నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శనివారం 19-10-2019 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 71 | పేజీలు: 4 | వెల: రూ.1/-

ఎవోసి కేంద్రం ఆధ్వర్యంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్

హైదరాబాద్,అక్టోబర్18(ఆర్ఎన్ఎ):సికింద్రాబాద్ ఏఓసీ కేంద్రం ఆధ్వర్యంలో డిసెంబర్ 2 నుంచి 2020 జనవరి 19వ తేదీ వరకు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహిస్తోంది. ఈ ర్యాలీలో భాగంగా హెడ్ క్వార్టర్స్ యూనిట్ కోటాలో సోల్జర్ క్లర్క్, సోల్జర్ జనరల్ డ్యూటీ, సోల్జర్ ట్రేడ్‌మెన్, ఔట్‌స్టాండింగ్ స్పోర్ట్స్‌మెన్(ఓపెన్ కెటగిరీ), మ్యూజిషియన్(ఓపెన్ కెటగిరీ)ల ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఔట్ స్టాండింగ్ స్పోర్ట్స్‌మెన్(ఓపెన్ కెటగిరీ) పోస్టులకు సికింద్రాబాద్ ఏఓసి కేంద్రంలోని తాఫర్ స్టేడియంలో 2019,నవంబర్ 29వ తేదీన ఉదయం 8 గంటలకు స్పోర్ట్ ట్రయల్ ఉంటుందన్నారు. ఔట్‌స్టాండింగ్ స్పోర్ట్‌మెన్ బాక్సింగ్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, హాకీ, స్విమ్మింగ్, రెస్టిలింగ్, అ÷–లథెటిక్స్, కబడ్డీలలో ప్రావీణ్యత చూపాల్సి ఉంటుందని, అందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాలతో హాజరు కావాల్సి ఉంటుంది. అదే విధంగా మ్యూజిషియన్ ఓపెన్ కెటగిరీ(మిలటరీ బ్యాండ్ మాత్రమే) కోసం డిసెంబర్ 2న ఉదయం 6 గంటలకు తాఫెర్ స్టేడియంలో హాజరు కావాల్సి ఉంటుంది. స్పోర్ట్‌మెన్‌కు పదిహేడున్నర సంవత్సరాల నుంచి 21 ఏళ్లలోపు, మ్యూజిషియన్ కోసం పదిహేడున్నర సంవత్సరాల నుంచి 23 ఏళ్ల వయస్సు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని రక్షణ శాఖ పౌర సంబంధాల శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.

కేసీఆర్‌కు కార్మిక చట్టాల గురించి తెల్వదా?

- ప్రభుత్వం లీకేజీలతో కార్మికులను ఇబ్బంది పెట్టాలని చూస్తుంది
- కార్మికులెవరూ భయపడొద్దు.. అండగా ఉంటాం
- తమను వెంటనే చర్చలకు పిలవాలి
- విలేకరుల సమావేశంలో ఆర్టీసీ జేఏసీ కన్వీనర్ అశ్వత్థామరెడ్డి
- అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించిన కార్మికులు
- అశ్వత్థామరెడ్డితో సహా పలువురిని అరెస్టు చేసిన పోలీసులు

హైదరాబాద్, అక్టోబర్18(ఆర్ఎన్ఎ) : ఆర్టీసీ సమ్మె విషయంలో మొండి ప్రభుత్వం మూర్ఖంగా వ్యవహరిస్తోందని జేఏసీ కన్వీనర్ అశ్వత్థామరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదని దుయ్యబట్టారు. సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమను చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లీకేజీలు ఇచ్చి ఆర్టీసీ కార్మికులను ఇబ్బంది పెట్టాలని చూస్తుందని ఆరోపించారు. కార్మికులెవరూ భయపడవద్దని.. అందరికీ తాము అండగా ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో అశ్వత్థామరెడ్డితో పాటు జేఏసీ కో కన్వీనర్ రాజిరెడ్డి, సీఐటీయూ అఖిల భారత ఉపాధ్యక్షుడు పద్మనాభన్ పాల్గొన్నారు. ఆర్టీసీ జేఏసీని విచ్ఛిన్నం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ చూస్తున్నారని ఆర్టీసీ జేఏసీ సహ కన్వీనర్ రాజిరెడ్డి విమర్శించారు. నిరుద్యోగులెవరూ తాత్కాలిక డ్రైవర్, కండక్టర్లుగా వెళ్ళకండని, ప్రజా రవాణా వ్యవస్థను విచ్ఛిన్నం చేయాలని ప్రభుత్వం కుట్ర చేస్తోందని అన్నారు. దయచేసి నిరుద్యోగులు కార్మికులుగా వెళ్ళకండి.. సమ్మెకు సహకరించండని రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంతరం సీఐటీయూ అఖిల భారత ఉపాధ్యక్షుడు పద్మనాభన్ మాట్లాడుతూ.. కార్మికులంతా కలిసి ఆర్టీసీ కార్మికుల కోసం ఉద్యమం చేయడం మంచి పరిణామం అన్నారు. కేంద్ర కార్మిక మంత్రిగా ఉండి కార్మిక చట్టాల గురించి కేసీఆర్‌కు తెలియదా అని ప్రశ్నించారు. 'సెల్ఫ్ డిస్మిస్ అనే పదం రాజ్యాంగంలో లేదని, ఉద్యమం నుంచి వచ్చిన కేసీఆర్ ఆర్టీసీ ఉద్యమాన్ని అణచివేస్తాను అంటే ఎట్లా..100 ఏండ్ల నుంచి ట్రేడ్ యూనియన్లు ఉన్నాయన్నారు. మనం నిజాం పాలనలో లేమని, రాజ్యాంగ పరమైన దేశంలో ఉన్నామని కేసీఆర్ గుర్తుంచుకోవాలన్నారు. సమ్మె చేయడం కార్మికుల హక్కు అని, బ్రిటిష్ రాజు లాగా కేసీఆర్ ప్రవర్తిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ ఉద్యమానికి రాజకీయ పార్టీలు కలిసి రావడం మంచి పరిణామమన్నారు. దేశ వ్యాప్తంగా తెలంగాణలో జరుగుతున్న ఆర్టీసీ సమ్మెకు మద్దతుగా నిరసన ప్రదర్శనలు చేస్తున్నారని పేర్కొన్నారు.

ఆర్టీసీ జేఏసీ కన్వీనర్ అశ్వత్థామరెడ్డి అరెస్ట్..

ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె 14వ రోజుకు చేరింది. హైకోర్టు సూచనలను అటు కార్మిక సంఘాలు, ఇటు ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోవడంతో పరిస్థితి అలాగే ఉంది. మరోవైపు, ఆర్టీసీ కార్మికులు తమ ఆందోళనలను మరింత తీవ్రతరం చేశారు. అక్టోబరు 19న తలపెట్టిన తెలంగాణ బంద్‌కు పలు రాజకీయ పార్టీలు, విద్యార్థి, ఉద్యోగ, కార్మిక సంఘాలు ఇప్పటికే మద్దతు తెలిపాయి. ఈ నేపథ్యంలో బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ ఆర్టీసీ జేఏసీ అధ్యర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ అశ్వత్థామరెడ్డిని సుందరయ్య విజ్ఞానభవన్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకొనే ప్రయత్నం చేయటంతో కార్మికులుఅడ్డుకున్నారు. దీంతో పోలీసులు, కార్మికుల మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు బలవంతంగా అశ్వత్థామరెడ్డితో పాటు, ఆర్టీసీ జేఏసీ సహ కన్వీనర్ రాజిరెడ్డి, వెంకన్నలను కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అశ్వత్థామరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం మొండి వైఖరిని వీడి, కార్మికులతో చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలను ఆయన కోరారు.

ఉగ్రనిధుల ప్రవాహం.. పాక్‌కు ఊరట

హైదరాబాద్: ఉగ్ర నిధుల ప్రవాహాన్ని నియంత్రించడంలో విఫలమైన పాకిస్థాన్.. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ కొరడా నుంచి తప్పించుకున్నది. ఆ దేశాన్ని బ్లాక్‌లిస్టులో పెడుతారని భావించినా.. పారిస్‌కు చెందిన ఎఫ్ఏటీఎఫ్ మాత్రం కొత్త డెడ్‌లైన్ విధించింది. 2020 ఫిబ్రవరి లోపు ఉగ్రనిధుల ప్రవాహాన్ని నియంత్రిం చాలని ఎఫ్ఏటీఎఫ్ తన వార్నింగ్‌లో పాక్‌ను కోరింది. 27 లక్ష్యాల్లో పాకిస్థాన్ ఎటువంటి టార్గెట్‌ను చేరుకోలేకపోయినా.. ఫైనాన్షియల్ టాస్క్‌ఫోర్స్ మాత్రం ఆ దేశంపై కనికరం చూపింది. నిధుల ప్రవాహం అంశంలో పూర్తి ప్రణాళికను పాక్ అమలు చేయాలని పారిస్ సంస్థ కోరింది. పాక్‌ను బ్లాక్‌లిస్టులో పెడుతారని ఆశించిన ఇండియా, అమెరికా లాంటి దేశాలకు ఎఫ్ఏటీఎఫ్ తన నిర్ణయంతో ఓ జలక్ ఇచ్చినట్లు అయ్యింది.

మెక్సికో నుంచి ఢిల్లీ చేరుకున్న 311 మంది భారతీయులు

హైదరాబాద్, అక్టోబర్ 18: మెక్సికో ద్వారా అమెరికాలోకి అక్రమంగా చొరబడాలని ప్రయత్నించిన 311 మంది భారతీ యులను వెనక్కి పంపిన విషయం తెలిసిందే. ప్రత్యేక బోయింగ్ 747 విమానంలో బయలుదేరిన వారంతా ఇవాళ ఢిల్లీ చేరుకున్నారు. మెక్సికో ఇమ్మిగ్రేషన్ అధికారులు వారిని స్వదేశానికి పంపారు. అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించేందుకు చాలా మంది విదేశీయులు మెక్సికో బోర్డర్ ద్వారా వెళ్లేందుకు ప్రయత్నిస్తుంటారు. అయితే ఇటీవల మెక్సికో ఇమ్మిగ్రేషన్ అధికారులు సుమారు 311 మంది భారతీయులను పట్టుకున్నారు. వచ్చిన వారిలో చాలా మందికి కనీసం లగేజీ కూడా లేకపోవడం శోచనీయం. భారతీయులను వెనక్కి పంపిన ఘటన పట్ల అమెరికా స్పందించింది. మానవ అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని యూఎస్ కస్టమ్స్ అధికారి మోర్గన్ చెప్పారు. మెక్సికోలో ఉండేందుకు డాక్యుమెంట్లు లేని కారణంగానే భారతీయులను వెనక్కి పంపినట్లు అధికారులు తెలిపారు.

అడవుల్లో నడిచాం..

ఢిల్లీ చేరుకున్న తర్వాత గౌరవ్ కుమార్ అనే భారతీయుడు మీడియాతో మాట్లాడాడు. తమ ఏజెంట్ అడవుల నుంచి అమెరికా వెళ్లేందుకు ఏర్పాట్లు చేశాడన్నాడు. సుమారు రెండు వారాల పాటు అడవుల్లో నడిచామన్నాడు. మెక్సికో నుంచి అందర్ని డిపోర్ట్ చేసినట్లు అతను చెప్పాడు. కేవలం భారతీయులనే డిపోర్ట్ చేశారని, శ్రీలంక, నేపాల్, కెమరూన్ నుంచి వచ్చినవారు అక్కడే ఉన్నట్లు అతను చెప్పాడు.

ఆర్టీసీ కార్మికులను..

మీడియానే రెచ్చకొడుతుంది

- కేసీఆర్ ఆర్టీసీకి మంచి చేయాలనుకుంటున్నరు
- ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, అక్టోబర్18(ఆర్ఎన్ఎ) : ఆర్టీసీ కార్మికులను మీడియానే రెచ్చగొడుతుందంటూ ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం మంచి చేయాలని చూస్తుంటే కొన్ని మీడియా శక్తులు వాటిని అడ్డుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీకి సీఎం కేసీఆర్ మంచి చేయాలని చూస్తుంటే కార్మికులను రెచ్చకొట్టడం సరికాదని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆర్టీసీ సమ్మె ఎక్కువ కావడానికి కారణం మీడియా నంస్థలేనని అన్నారు. కార్మికులకు నాయకులకు గ్యాప్ పెంచేలా మీడియా చేస్తుందని చెప్పారు. మీడియా ప్లాన్ ఏంటంటే? కార్మికులను రెచ్చగొట్టాలె, చర్చలు జరుగకుండ చేయాలని చూస్తున్నాయని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. లేని నమ్మెను ఉన్నదన్నట్టుగా మీడియా చూపెడుతుందా అని రిపోర్టర్ అడుగగా.. మీ అంతరాత్మపై? మీ పిల్లల మీద ఒట్టేసుకుని చెప్పండి కార్మికులకు మీడియా న్యాయం చేయాలని చేస్తున్నదా అని ఎదురు ప్రశ్నించారు. ప్రభుత్వానికి, కార్మికులకు గ్యాప్ పెట్టి దూరం పెరిగేటట్టు చేస్తున్నారని అన్నారు. మీరు.. ఇంకా కొంతమంది వాళ్లు ఆత్మవరిశీలన చేసుకోవాలని శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. శ్రీనివాస్‌గౌడ్ వ్యాఖ్యలపై పలువురు కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏ కార్యక్రమం చూపినా ఇక మీడియా చూపెట్టకూడదా అంటూ మండిపడ్డుతున్నారు. తమ సమస్యల పరిష్కారంలో పోరాటాన్ని మీడియా కవర్ చేస్తుంటే దానిని కూడా చేయకుండా చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తండాల్లో వందశాతం ఓట్లు కారు గుర్తుకే...

హుజూర్‌నగర్, అక్టోబర్ 18: హుజూర్‌నగర్ ఉప ఎన్నికల్లో భాగంగా ఈ రోజు మంత్రి సత్యవతి రాథోడ్ నేరేడుచర్ల మండలంలోని తండాల్లో పర్యటించారు. తమ తండాల్లో రోడ్డు లేవని, ఇండ్లు లేవని కనీసం ఒక్క నాయకుడు కూడా మా కోసం రాలేదని ఈ రోజు మంత్రి స్వయంగా మీరు వచ్చినందుకు తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఈ తండాలకు రోడ్లు వేయించే బాధ్యత తనదని, అర్హులం దరికీ ఇండ్లు కూడా మంజూరు చేస్తానని, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి కేటాయింపులు చేసి తండాలను అభివృద్ధి చేస్తానని వాగ్దానం చేశారు.తండాలలో వందకు వందశాతం కారుగుర్తుకు ఓటు వేస్తామని తీర్మాణాలు చేస్తున్నాయని, అన్ని తండాలూ అదే స్ఫూర్తిని ప్రదర్శించి టీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఇన్ని రోజులు కనీసం చూడడానికే రానివాళ్లు ఇక మీ సమస్యలు ఎక్కడ పట్టించుకుంటారని అన్నారు. ఈ సారి కారు గుర్తుకు ఓటు వేసి చూడండి అభివృద్ధి చేసే చూపెట్టే బాధ్యత తనదన్నారు. తండాలోని ముఖ్యులకు తన సెల్‌ఫోన్ నంబర్ ఇచ్చి సమస్యలు తనతో చెప్పాలని కోరారు. మంత్రి హామీతో తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు.

అక్రమాలు తవ్వేస్తున్నారు..!

హైదరాబాద్, అక్టోబర్ 18: జలమండలి నెలవారీ ఆదాయాన్ని పెంచేందుకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని ఎండీ దానకిశోర్ తెలిపారు. ఖైరతాబాద్ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఇంటింటి సర్వేపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంటింటి సర్వేలో ఎన్ని ప్రాంతాల్లో, ఎన్ని ఇండ్లల్లో సర్వే చేపట్టారో ఎండీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో వివరాల నమోదులో నూతన ఇబ్బందులు, అనుమానాలు తలెత్తితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి నివృత్తి చేసుకోవాలని సూచించారు. సర్వే ఫాంలో ఇంకా నూతనంగా ఏవైనా అంశాలు చేర్చాలా అని చర్చించారు. డొమెస్టిక్, కమర్షియల్, ఎంఎస్‌బీ భవనాలు తేడా లేకుండా ప్రతీ భవన్ క్యాన్ నంబరు సర్వే రికార్డులో నమోదు చేయాలని సూచించారు. సర్వేలో వివరాల నమోదులో నిర్లక్ష్యం వహించినా, తప్పుడు వివరాలు నమోదు చేసినా శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఈ సందర్భంగా ఎండీ హెచ్చరించారు.

ఇప్పటికే జరిగిన సర్వేలో 10శాతం వివరాలను విజిలెన్స్ సీవీఓ తనిఖీ చేసి మూడు రోజుల్లో రిపోర్టు సమర్పించాలని తెలిపారు. నల్లా కనెక్షన్ లేకున్నా సరే సివరేజీ వ్యవస్థను వినియోగిస్తున్న భవనాలను కూడా తనిఖీలు చేసి సివరేజీ క్యాన్ నంబర్లు కేటాయించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇప్పటి వరకు ఆరు డివిజన్ల పరిధిలో ఐదు బృందాలు 3423 కనెక్షన్లను సర్వే చేయగా, అందులో ఇప్పటికే ఉన్న 3293 మంచినీటి కనెక్షన్లు గుర్తించగా, కొత్తగా 130 సివరేజీ, 321 కమర్షియల్, 143 ఎంఎస్‌బీ కనెక్షన్లు, 33 అక్రమ నల్లా కనెక్షన్లు, 66 రికార్డులో నమోదు చేయని భవనం, ప్లాట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ వివరాల ప్రకారం.. ఒకేసారి కనెక్షన్ ఛార్జీల రూపంలో దాదాపుగా రూ.ఒక కోటి, నెలనెలా నల్లా బిల్లు ద్వారా దాదాపు రూ.10లక్షల ఆదాయం సమకూరుతుందని అంచనా వేశారు. ఈ సర్వేలో నిరంతరంగా నగరం నలువైపులా కొనసాగుతుందని ఎండీ పేర్కొన్నారు. అదనంగా బృందాలను ఏర్పాటు చేయడానికి మరో 150 మందిని గుర్తించాలని అధికారులను ఎండీ ఆదేశించారు.

మంచినీటి సరఫరా, సివరేజీ పైపుల నెట్ వర్కింగ్, మ్యాపింగ్ వాల్వ్‌లు, మ్యాన్‌హోళ్ల గుర్తింపు, జియో ట్యాగింగ్ పనుల పురోగతిపై ఎండీ సమీక్షించారు. ఈనెల చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని ప్రతీ క్యాన్ నంబరును ఆన్‌లైన్లో ఆ ఇంటి వివరాలు సంబంధించిన ఫొటో లింక్ చేయడానికి సాంకేతిక పరిజ్ఞానం రూపొందించాలని, నగరంలో ప్రతీ భవనం ఫొటో తీసి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచడానికి అవసరమైన సాఫ్ట్‌వేర్ రూపొందించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. అనంతరం వాక్ కార్యక్రమంపై ఎండీ సమీక్ష నిర్వహించారు. ఇంటింటికీ మార్కింగ్ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డైరెక్టర్లు అజ్మీరా కృష్ణ, పి.రవిలతోపాటు పలువురు సీజీఎంలు, జీఎంలు పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబానికి

ఆర్టీసీ కార్మికుల శాపం తగులుతుంది

- కార్మికుల ఉద్యోగాలు ఎక్కడికిపోవు.. ఆందోళన వద్దు
- టీఎన్జీవో, టీజీవోలు ఎంగిలి మెతుకులు తినడాన్ని మానుకోవాలి
- మెఘా కంపెనీకి ఆర్టీసీ ఆస్తులు కట్టబెట్టేందుకు కుట్ర
- దీని వెనక ఓ మంత్రి ఉండి నడిపిస్తున్నారు
- దోచుకోవడానికి రెండు రాష్ట్రాల సీఎంలు ఏకమయ్యారు
- ఏఐసీసీ సెక్రటరీ మధుయాష్కి

హైదరాబాద్, అక్టోబర్18(ఆర్ఎన్ఎ) : ఆర్టీసీ కార్మికుల శాపం కేసీఆర్ కుటుంబానికి తగులుతుందని కాంగ్రెస్ మాజీ ఎంపీ, ఏఐసీసీ సెక్రటరీ మధుయాష్కీ వ్యాఖ్యానించారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు.. ఈ సందర్భంగా కేసీఆర్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ సంపదలో ఆర్టీసీ కార్మికులు కూడా భాగస్వాములని మధుయాష్కి చెప్పారు. పక్క రాష్ట్రంలో కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారితే.. సొంత రాష్ట్రంలో కార్మికులు ఉద్యోగాలు పోగొట్టుకోవడం బాధాకరమన్నారు. ఉద్యోగాలు ఎక్కడ పోవని, కార్మికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మధుయాష్కి పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె 50వేల మంది ఉద్యోగులది కాదని, ఐదు కోట్లమంది ప్రజల సమస్య అని అన్నారు. కేసీఆర్ నిర్ణయాలు కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ సవ్టాలు ఒక కట్టు కదా అని మధుయాష్కి ప్రశ్నించారు. ఆర్టీసీ ఆస్తులను కుటుంబ సభ్యులకు కట్టబెట్టే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఎన్జీవో, టీజీవోలు ఎంగిలి మెతుకులు తినడాన్ని మానుకోవాలన్నారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పదవులకు ఆశపడి ఉద్యోగులకు మోసం చేయొద్దని, ఆలస్యంగానైనా వారు ఆర్టీసీ కార్మికులకు మద్దతు తెలపడం సంతోషమన్నారు. మలిదశ ఉద్యమానికి ప్రజలంతా సిద్ధం కావాలని, శనివారం బంద్‌కు ప్రజలంతా మద్దతు తెలుపాలని మధుయాష్కి కోరారు. గవర్నర్ చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలన్నారు. ఆర్టీసీ అప్పులు అనేది ఉత్తదేనని.. మెఘా కంపెనీకి ఆర్టీసీ ఆస్తులు కట్టబెట్టడం ఓ కుట్ర అని అన్నారు. దీని వెనక ఓ మంత్రి ఉండి నడిపిస్తున్నాని ఆరోపించారు. పలువురిపై నక్సలిజం పేరుతో కేసులు పెడుతున్నారని, నక్సలిజం పేరుతో కేసులు పెట్టి వేధించడం మానుకోవాలని సూచించారు. తెలంగాణ ఆస్తులు దోచుకోవడానికి ఇద్దరు సీఎంలు ఏకమయ్యారని, తెలంగాణను వ్యతిరేకించిన జగన్‌తో ఎలా కలిసి పనిచేస్తారని మధుయాష్కి సూటి ప్రశ్న సంధించారు. కేసీఆర్ తన విధానాలను మార్చుకోవాలని, తెలంగాణ ప్రజలకు మేలుజరిగేలా పాలన సాగించాలని మధుయాష్కిగౌడ్ సూచించారు. లేకుంటే ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. హుజూర్‌నగర్‌లో తెరాసకు ఓటమి భయం పట్టుకుందని, ఓటమి భయంతోనే కేటీఆర్ రోడ్ షోలు ,కేసీఆర్ సభ రద్దు చేసుకున్నారని మధుయాష్కి అన్నారు.

నూతన సీజేఐగా శరద్ అరవింద్ బోబ్డే!

- వచ్చేనెల 17న పదవీ విమరణ చేయనున్న ప్రస్తుత సీజే
- బోబ్డే పేరును ప్రతిపాస్తూ కేంద్ర న్యాయ శాఖకు సీజే గోగయ్ లేఖ

న్యూఢిల్లీ, అక్టోబర్18(ఆర్ఎన్ఎ) : సుప్రీంకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)గా జస్టిస్ శరద్ అరవింద్ బోబ్డే బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత సీజేఐ జస్టిస్ రంజన్ గొగోయ్ నవంబరు 17న పదవీ విరమణ చేయనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన స్థానంలో నూతన సీజేఐగా జస్టిస్ శరద్ అరవింద్ బోబ్డే పేరును ప్రతిపాదిస్తూ కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖకు ఆయన లేఖ రాశారు. నియామకానికి సంబంధించిన పత్రాలు కూడా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. దీంతో నవంబరు 18న జస్టిస్ శరద్ అరవింద్ బోబ్డే ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. కాగా కొలీజియం సిఫార్సుల మేరకు సుప్రీంకోర్టు జడ్జీల నియామకం జరుగుతుందన్న విషయం తెలిసిందే. సీనియారిటీ ప్రకారం జడ్జీల నియామకం జరిపే సంప్రదాయం కొనసాగుతోంది. ఇక ప్రస్తుతం ఉన్న అత్యున్నత న్యాయస్థానం జడ్జీల్లో రంజన్ గొగోయ్ తర్వాత శరద్ అరవింద్ సీనియర్‌గా ఉన్నారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు 47వ ప్రధాన న్యాయమూర్తిగా ఆయన నియామకం లాంఛనప్రాయమే కానుంది. కాగా 1956 ఏప్రిల్24న మహారాష్ట్రలోని నాగపూర్‌కు చెందిన న్యాయవాద కుటుంబంలో బోబ్డే జన్మించారు. నాగ్‌పూర్ యూనివర్సిటీకి చెందిన ఎస్ఎఫ్ఎస్ కాలేజీలో న్యాయ విద్యనభ్యసించిన ఆయన.. 1978లో అడ్వకేట్‌గా తనపేరు నమోదు చేసుకున్నారు. బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచీలో న్యాయవాదిగా ప్రాక్టీసు చేశారు. మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేయడంతో పాటుగా... మహారాష్ట్ర నేషనల్ లా యూనివర్సిటీ ఛాన్సలర్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందిస్తున్న జస్టిస్ బోబ్డే.. రామ జన్మభూమి– బాబ్రీ మసీదు కేసును విచారిస్తున్న ఐదుగురు జడ్జీల ధర్మాసనంలో ఒకరుగా ఉన్నారు. ఇక జస్టిస్ శరద్ అరవింద్ తండ్రి అరవింద్ బోబ్డే 1980–85 మధ్య కాలంలో మహారాష్ట్ర అడ్వకేట్ జనరల్‌గా పనిచేశారు. శరద్ అరవింద్ అన్న వినోద్ బోబ్డే కూడా పేరు మోసిన లాయర్(సుప్రీంకోర్టు)గా గుర్తింపు తెచ్చుకున్నారు.

మంత్రి సమక్షంలో భారీగా చేరికలు

గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన జగదీశ్వర్ రెడ్డి

సూర్యాపేట,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): జిల్లాలోని గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామవాసులు అధికార టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విపక్ష కాంగ్రెస్ పార్టీ సభ్యులుగా విజయం సాధించిన ఐదుగురు వార్డు సభ్యులు వారి అనుచరులతో సహా నేడు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి గులాబీ గూటికి బారులు కడుతున్నారన్నారు. నానాటికి అంతరించి పోతున్న కాంగ్రెస్, ఇప్పటికే కనుమరుగైపోయిన కమ్యూనిస్టు పార్టీలతో ప్రయోజనం లేదనుకున్న లీడర్, క్యాడర్ టీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఎమ్మెల్యే, మంత్రిగా కూడి ఉండి నియోజకవర్గాన్ని పట్టించుకోని వ్యక్తి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్నా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేక పోయారన్నారు. ప్రజలను మభ్యపెట్టి మరోసారి లబ్దిపొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తమ్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా హుజూర్‌నగర్ ఉపఎన్నికలో గులాబీ జెండానే ఎగురుతుందని మంత్రి పేర్కొన్నారు.

చరిత్రలో నేటినిజం

కం॥ అన్నార్తుల, నిరుపేదల
తన్నీళ్లసారి సారి తధలైప్రతిధలై
ఎన్నుదగిన తెలి పరుచు-జ
గన్నాధము గంటమందు ఘనత వహించెన్!!

(అక్టోబర్ 19 ఇచ్చాపురం జగన్నాధం జయంతి..)

-రాధశ్రీ
సెల్: 9494481210

హర్యానాలో భారీగానగదుపట్టివేత

కారుడిక్కీలో 1.30కోట్లు స్వాధీనం

చండీఘడ్,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): కారు డిక్కిలో రూ.1.30 కోట్ల నగదును అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. ఈ ఘటన హర్యానాలోని గుర్‌గ్రామ్‌లో చోటుచేసుకుంది. హర్యానాలో ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన తర్వాత ఇంత పెద్ద మొత్తంలో నగదు పట్టుబడటం ఇదే తొలిసారి. నిందితుడిని ఢిల్లీకి చెందిన దివేశ్‌గా గుర్తించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఎంజీ రోడ్‌లో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టగా నగదు పట్టుబడింది. ఓటర్లను ప్రభావితం చేసేందుకు నగదును తరలిస్తున్నట్లుగా సమాచారమని పోలీసులు వెల్లడించారు. నగదును సీజ్ చేసిన పోలీసులు వ్యక్తిని అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు.

ఆజంఖాన్‌కు ఉసురు తగిలింది

–శాపనార్థాలుపెట్టిన మాజీ ఎంపి జయప్రద

లక్నో,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్‌లో జరిగిన ఓ ర్యాలీలో సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ఆజంఖాన్ ఏడ్చారు. ఆ నియోజకవర్గంలో ఆయనపై సుమారు 80

యోగం ఉండి తీరాలి..!!

నేటినిజం
శనివారం 19-10-2019

గడిచే రోజుల్లో ఎవరు గొప్ప? ఎవరు సాధారణం అనుకుంటే మన మనసు చెప్పే సమాధానమే నిజమని మనం అనుకోలేము. ఎందుకంటే మన మనసు మనల్నే చూపుతుంది. మనదే నిజమంటుంది. మనమే అమాయకులమంటుంది. మనదే జీవితం అంటుంది. కానీ ఏది నిజం అని తెలుసుకోవాలంటే సాధన తప్పనిసరి. ఈ విచిత్ర సూత్రం మనకు మనం అనుకున్నంత త్వరగా కొరుకుడు పడదు. మింగుడు అసలే పడదు. మనకే తెలియదు మనం దేనికోసం వెదుకుతున్నామో? మనకే తెలియదు మనం దేనిని అంగీకరిస్తున్నామో, మనకే తెలియదు మనం ఎవరిని, ఎందుకు , ఎంతగా ఇష్టపడుతున్నామో, అంతకంటే ఎంతగా కష్టపెడుతున్నామో, ఎంతగా నష్టానికి గురిచేస్తున్నామో..! వీటన్నింటికి ఒకటే సమాధానం అన్వేషణ. ఆ అన్వేషణ శారీరకమైనదా అంటే అది కాదు. మానసికమైనదే అనుకున్నా కాదు. అన్వేషణ అనేది భక్తితత్వమైనది. ఈ అన్వేషణలో ఆశక్తి ఉండాలి. శక్తి ఉండాలి. తెలుసుకోవాలనే తపన ఉండాలి. అదే భక్తి. అదే ప్రేమ. అదే మనల్ని చివరికంటా నడిపించే ఆరాధన.. ఆత్మయోగానికి ఎవరెన్ని అర్థాలు చెప్పినా , ఎన్ని విధాలుగా నిర్వచించినా భక్తే సమాధానం. భక్తిని మించిన యోగం, ఆసక్తిని మించి భోగం మరొకటి లేదు. ఉండదు కూడా. అలాంటి భక్తిని ఎవరెన్ని విధాలుగా తెలియజేసినా అది ఆత్మకు సంబంధించింది కూడా!

ఉదాహరణకు పువ్వుల్ని గురించి తెలుసుకుందాం. గులాబీని చూస్తూ ' అబ్బ! ఎంత సౌందర్యంగా ఉందో అనుకుంటాం! కానీ ఆ గులాబీ రావడానికి ఆ విత్తనం ఎంత బాధపడిందో? బయటపడి మొక్కగా రావడానికి ఎంతగా నొప్పిని భరించిందో? ఆ మొక్క చెట్టుగా ఎదగడానికి ఎన్ని ఆటుపోట్లను తట్టుకుందో? ఎదిగి అందులోని ఒక మొగ్గ పువ్వుగా పూసి పదిమందికి అందంగా కనిపించడం వెనుక ఎంత ఆవేదన దాగుందో మనకు తెలియదు. తెలియజెప్పినా మనకు వద్దు పొమ్మని చెబుతాము. ఒక ఉదయం సూర్యారాధనలో మమైకమైన సమయం చూసి చటుక్కున తెంపి దేవుని పాదాలచెంతో లేక తలకు అలంకారంగానో లేక మరేరకమైన సౌందర్యాకృతిలోనో మారిపోతుంది. అలాగే మల్లె, అలాగే మరే ఇతర పువ్వు అయినా. భగవంతుని అలంకరించాలన్నా, తలను అలరించాలన్నా ఎన్ని మొక్కలు గుండెలు బాదుకుంటాయో, ఎన్ని ప్రాణాలు విలవిలలాడుతాయో మనకు అంచనాలేదు. ఒక పువ్వు అందం గురించి వినడమే కాకుండా, దానిలోని సౌకుమార్యం, సౌందర్యం, వర్ణం, పరిమళం ఇవన్నిటి వెనుక ఒక బోధ ఉంది. ఒక మనిషి నవ్వాలంటే ఎంత ప్రయత్నం చేయాలి? ఒక పువ్వు పరిమళించాలన్నా అంతే కసరత్తు చేయాలి. అలా ప్రకృతిలో దేనిని మనం స్పర్శించి తరించాలన్నా, మనం ఎవరిని తట్టి పలకరించాలన్నా యోగం ఉండితీరాలి..!!

యోగమే. అత్యున్నత, అత్యుత్తమ స్థాయికి మించిన అదృష్టమే. గీతలో శ్రీకృష్ణుడు అర్జునుని యోగివి కావాలన్నాడు. ఆ తర్వాత ఆయనే భక్తి యోగం, కర్మయోగం, రాజయోగం లాంటి అనేక యోగాలను బోధించాడు. యోగం భగవంతుడికి సంబంధించినదే కాదు.

సామాజిక వర్గాల ఓట్ల కోసంగాలం

జాబితా ముందేసుకుని ఓట్లు లాగే యత్నాలు

నల్లగొండ,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): హుజూర్‌నగర్‌లో రాజకీయం రక్తి కడుతోంది. అసెంబ్లీ ఉప ఎన్నిక పోరు రోజురోజుకూ ఆసక్తికర మలుపు తిరుగుతోంది. ప్రధానంగా లంబాడా తండాలు ఎక్కువగా ఉన్నీ నియోజకవర్గంలో గెలుపు విషయంలో కుల సమీకరణాలు కూడా పనిచేస్తాయని అబిప్రాయంగా ఉంది. టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ , టీటీడీపీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు బరిలో దిగడంతో రాజకీయంగా బాగా వేడెక్కింది. అయితే ప్రధాన పోటీ మాత్రం కాంగ్రెస్, టీఆర్ఎస్‌కు మధ్య ఉంటుందని అంతా భావిస్తున్నా ఏసామాజిక వర్గం ఎటన్నది ఆసక్తిగా మారింది. హుజూర్‌నగర్‌లో రెడ్డి, లంబాడీ, ఎస్సీ (మాదిగ), గౌడ్, యాదవ, మున్నూరు కాపు సామాజిక వర్గాలు బలంగా ఉన్నాయి. దీంతో ఆయా వర్గాలను మచ్చిక చేసుకుని, రాజకీయ వర్గాలు పావులు కదుపుతున్నాయి. మొత్తంగా ఈ వర్గాల ఓటర్లు 80 వేలకుపైగా ఉన్న ఈ నియోజకవర్గంలో వెనుకబడిన వర్గాల ప్రజలు ఎటు మొగ్గు చూపితే అటే విజయావకాశాలు మెండుగా ఉంటాయి. ఈనేపథ్యంలోనే బీసీ ఓట్లను పొందేందుకు టీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ప్రతీ ఒక్క ఓటు కీలకం కానుండటంతో ఇతర పార్టీలతో తమకు నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇక్కడ ఓటు కలిగిన వారి జాబితాను సేకరించి వారిని ఓటేసేందుకు రప్పించే పనలి పడ్డారు. బీజేపీ నుంచి కోట రామారావు, టీటీడీపీ అభ్యర్థిగా చావా కిరణ్మయిలను ఆయా పార్టీలు ప్రకటించాయి. ఇక తెలంగాణ ఇంటి పార్టీ బలపరిచిన స్వంతంత్య అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న రంగంలోకి దిగారు. రేసులో ఎంత మంది ఉన్నా ప్రధాన పోటీ మాత్రం టీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ మధ్యే ఉంటున్నది స్పష్టం. ఈ క్రమంలోనే ఇక్కడ టీడీపీ, బీజేపీ, సీపీఎం పార్టీలతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థుల ఓట్లు ఎవరికి మైనస్ అవుతాయి... ఎవరికి ప్లస్ అవుతాయనేది ఎవ్వరికి అంతు పట్టడం లేదు. దీంతో ప్రధాన పార్టీల్లో టెన్షన్ వాతావరణం ఉంది.

ఆర్టీసీ సమ్మెపై దమనకాండ తగదు

తెలంగాణ తెచ్చుకున్నది అణచివేత కోసమా

రైతుల సమస్యలు గాలికి వదిలారు: డిసిసి

ఆదిలాబాద్,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులతో పాటు,వివిధ వర్గాల ప్రజలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని డిసిసి అధ్యక్షుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.

ఎంతకాలం ఇలా బెదిరింపు రాజకీయాలుచేస్తారని ఆయన ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ దగాకోరు విదానానికి నిదర్శనమని అన్నారు. ఈ నెల 19న తలపెట్టిన తెలంగాణ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటున్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బలిదానాలు జరగడం దారుణమన్నారు. ఉద్యోగాల కోసం రాష్ట్రం తెచ్చుకుంటే ఇప్పుడు ఆ ఉద్యోగాలనే తీసేస్తానని బెదిరించడం కేసీఆర్ అహంకారానికి నిదర్శనమన్నారు. ఆర్టీసీ కార్మికులను, ఉద్యోగులను సీఎం కేసీఆర్ కుక్క తోకతో పోల్చడం సిగ్గు చేటన్నారు. కేసీఆర్ నియంతలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. లాఠీలతో ముందుకు వస్తే.. ప్రజలు త్వరలోనే బుద్ది చెబుతారన్నారు. ఆర్టీసీ కార్మికులకు సీఎం కేసీఆర్ క్షమాపణలు చెప్పి వెంటనే వారందరిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణ ఉద్యమం మాదిరే ఆర్టీసీ ఉద్యమం కూడా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇకపోతే ప్రభుత్వం ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దెబ్బతిన్న సోయాను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ మంత్రికి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలనే ఆలోచన రాకపోవడం విడ్డూరమన్నారు. పెట్టుబడి రాయితీని రైతులకు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో పంటలు కోల్పోయి రైతులు ఇబ్బంది పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆదుకునేందుకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని అన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలను పండించిన రైతులను తెరాస ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోందని విమర్శించారు. వర్షంతో జిల్లాలో ప్రత్తి,సోయా పంట చాల వరకు దెబ్బతిందని, వాటిని ఎవరూ కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. మిషన్ భగీరథ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు మింగేస్తుందని ఆరోపించారు. నకిలీ విత్తనాలను నాటి రైతులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

లక్ష్యం మేరకు వరిధాన్యం సేకరణ

ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్న మంత్రి

ఏర్పాట్లు చేస్తున్న పౌరసరఫరాల శాఖ

నిజామాబాద్,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): ఈ ఖరీఫ్ సీజన్‌లో పక్కాగా వరి ధాన్యం సేకరణను చేపట్టనున్నట్లు జిల్లా పౌరసరఫరా శాఖ అధికారులు తెలిపారు. మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాట్లు చేస్తున్నారు. వీటన్నింటికి సంబంధించి పౌరసరఫరాల శాఖ స్పష్టత ఇవ్వనుంది. కొనుగోలు కేంద్రాల్లో అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని స్పష్టమైన ఆదేశాలు కూడా అందాయి. మరోవైపు జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి తాజాగా అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట టెంట్లు, తాగునీటి వసతితో పాటు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఉన్నతాధి కారులు సూచించారు. గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఉండాలని ఆదేశించారు. ఖరీఫ్‌లో పంట దిగుబడి పెరగనుందన్న అంచనా మేరకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కలిపి వీలైనంత మేరకు వరిధాన్యం కొనుగోలు చేయాలని పౌరసరఫరాల శాఖ లక్ష్యం పెట్టుకొంది. ఇందుకుగాను రెండు జిల్లాల్లో 280 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ధాన్యం కొనుగోలు చేసిన మరుక్షణమే రైతు వ్యక్తిగత ఖాతాల్లో నగదు జమయ్యేలా చూడాలని ఆదేశాలు అందాయి. ధాన్యం దిగుబడి పెరిగిందన్న అంచనాతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల శాఖ ఆదేశాలు జారీ చేసింది. మద్దతు ధరను ప్రకటించిన నేపథ్యంలో జిల్లా అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించే ధాన్యానికి కనీస మద్దతు ధర ప్రకారం 48 గంటల్లోగా ఖాతాల్లో నగదు జమ చేసేలా జిల్లా అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రతీ కొనుగోలు కేంద్రానికి ఒక్కో ట్యాబ్‌ను కేటాయించి పరిస్థితిని అంచనా వేస్తారు. డీలర్లు సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకుని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని పౌరసరఫరాల శాఖ భావిస్తోంది. అయితే నామ్ వ్యవహారాల వల్ల ఏర్పడ్డ ప్రతిష్టంభన రెండురోజుల్లో కొలిక్కి రాగలదని భావిస్తున్నారు.

సమస్యలన్నీ కంప్యూటర్‌లో నమోదు

జనగామ,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరిస్తున్న విన్నపాలను రిజిస్టర్‌లో రాసి కంప్యూటర్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. అర్హత మేరకు ప్రతీ లబ్దిదారుడికి సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాల నియామకం లేనందువల్ల అవుట్‌సోర్సింగ్ పోస్టులపై నిబంధనల మేరకు నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ పరిధిలోని ప్రజలు ఎక్కువగా ఒకే సమస్యపై వస్తున్నందు వల్ల ఇకపై అలా కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విభజన సమస్యలకు సంబంధించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని అన్నారు. అనేక సమస్యలను ఎప్పటికప్పుడు గ్రామస్థులు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు.

ఏకం పేరుతో అక్రమాలు అనేకం

హైదరాబాద్, అక్టోబర్ 18:భక్తుల మనోభావాలను సొమ్ము చేసుకుంటూ వారిని మోసం చేసే క్రమంలో అక్రమాస్తులు కూడబెడుతున్న దగుల్బాజీలు కాలక్రమంలో దొరికిపోతున్నారు. ఆశారం బాపూ, దేరాబాబా, ఇలా అనేకులు ప్రజల నమ్మకాలతో చెలగాల మాడారు. విలాసవంతమైన జీవితం కోసం వేలకోట్లు కూడబెట్టడం, ప్రజలతో ఊడిగిం చేయించు కోవడం, ప్రజల మూఢనమ్మకాలను అడ్డం పెట్టుకుని అకృత్యాలకు పాల్పడం లాంటి ఘాతుకాలకు ఒడిగడుతున్నారు. తాజాగా కల్కి భగవాన్ పేరుతో జరుగుతన్న అక్రమాలు ఈ కోవలోకే వస్తాయి. ఓ సామాన్యుడు అసామాన్యుడిగా ప్రజల నమ్మకాలను పెట్టుబడిగా పెట్టి ఎదిగిన క్రమం ఆశ్చర్యం కలిగించక మానదు. కల్కి భగవాన్ ఆశ్రమవేమ ఓ మిన్నరీ. అక్కడ ఏం జరుగుతుందో బయటి వారికి తెలియదు. వారేం చేస్తారో చెప్పరు. బయటకు మాత్రం ఆధ్యాత్మిక శిక్షణ తరగతులు.. గ్రామాల అభివృద్ధి. ఇవన్నీ ఓ ఆచ్ఛాదనగా సాగుతున్నాయి. సరిగ్గా దేరాబాబా, ఆశారం బాపూల ఆశ్రమాల్లో ఇలాగే జరగ్గా వారిని కోర్టులు ఊచలు లెక్కపెట్టిస్తున్నాయి. ఐదెకరాల నుంచి ప్రారంభమైన కల్కి ఆశ్రమం.. వేలాది ఎకరాలకు విస్తరించింది. అయితే కొంత కాలంగా కల్కి పేరు మారింది. ఇప్పుడు 'ఏకం'. ఇదొక్కటే కాదు.. రకరకాల కంపెనీలు, ట్రస్టీల పేర్లతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కల్కి పేరు ఎందుకు మార్చాల్సి వచ్చింది. ఇన్నేళ్లుగా ఆశ్రమం వైపు చూడని ఐటీ అధికారులు అకస్మాత్తుగా ఎందుకు సోదాలు నిర్వహిస్తున్నారన్నది పి÷-పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారింది. విజయ్‌కుమార్ నాయుడు అలియాస్ కల్కి భగవాన్ తొలినాళ్లలో బీమా సంస్థలో క్లర్క్‌గా జీవితాన్ని ప్రారంభించాక అతని అక్రమాలకు అంతు లేకుండ ఆపోయింది. ఆ తర్వాత ఉద్యోగాన్ని వదిలేసి 1989లో కుప్పం నియోజకవర్గం రామకుప్పం వద్ద జీవాశ్రమం పేరుతో ఇంగ్లిష్ మీడియం పాఠశాలను ప్రారంభించారు. అది కాస్త దివాళా తీయడంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. విష్ణుమూర్తి పదో అవతారం కల్కి భగవాన్‌గా చెప్పుకుంటూ విజయ్ కుమార్ వరదయ్యఎ ాళంలో ప్రత్యక్షమ య్యారు. అక్కడ ఐదెకరాల్లో కల్కి ఆశ్రమాన్ని ప్రారంభించారు. ఆ తరువాత కొన్నాళ్లకు రామకుప్పం వద్ద ఉన్న జీవాశ్రమం 'సత్యలోకం'గా మారింది. ప్రధాన కార్యా లయం తమిళనాడు చెన్నైలో ఏర్పాటు చేసు కున్నారు. విజయకుమార్ భార్య పద్మావతి, కుమారుడు కృష్ణ, కోడలు ప్రీతి వీరంతా ప్రధాన ప్రచారకర్తలుగా భక్తుల మనోభా వాలు పెట్టుబడిగా అక్రమ సాగు మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది. ఇలాంటి ఆధ్యాత్మికత వెల్లివిసే చోట ఎందుకీ ఐటి దాడులన్న అనుమానాలు వస్తున్నాయి. వ్యాపారాలు ఉంటేనే ఐటివారు రంగంప్రఎ ేశం చేస్తారు. సరిగ్గా ఇప్పుడక్కడ అదే సాగిందని సమాచారం. మరి కల్కిభగవాన్ దంపతులు అజ్ఞాతంలో ఎందుకు ఉన్నారు. మరోవైపు వారికి చెందిన ఆశ్రమాలు, వ్యాపార సంస్థలపై రెండోరోజైన గురువారం ఆదాయం పన్ను అధికారుల దాడులు కొనసాగాయి. దక్షిణాది రాష్ట్రాలలో 40 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు జరిఎ ారు. హైదరాబాద్‌లోని స్టూడియో ఎన్ కార్యాలయం తోపాటు డబ్ల్యూఎల్ స్టక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిల్మ్‌నగర్‌లోని కల్కిభగవాన్ కుమారుడు కృష్ణకు చెందిన ఆస్తులతోపాటు, ఆయన వ్యాపార భాగస్వాములపై కూడా ఐటీ దాడులు జరిగాయి. స్థానిక ఐటీ అధికారుల సహకారంతో చెన్నైకి చెందిన అధికారుల బృందం ఈ సోదాలు నిర్వహించింది. మణికొండలోని పంచవటి కాలనీలో ఉన్న స్టూడియో ఎన్ చానల్‌ను నటుడు జూనియర్ ఎన్టీఆర్ మామ నార్నే శ్రీనివాసరావు నుంచి 2014లో కల్కి భగవాన్ కొనుగోలు చేశాడు. ఈ నేపథ్యంలో ఐటీ అధికారులు ఈ సంస్థలో తనిఖీలు చేశారు. నిజానికి ఆధ్యాత్మిక వేత్తలకు ఇవన్నీ అవసరమా అన్నదే ప్రశ్న. ఆధ్యాత్మికత ముసుగు కావడం వల్లే ఈ దందాలన్నీ చేస్తారు. అందుకే ఐటిదాడులకు ఆస్కారం ఏర్పడింది. కల్కి భగవాన్ ఆశ్రమం ఐదెకరాల నుంచి ప్రారంభమై వేలాది ఎకరాలకు విస్తరించింది. ఆశ్రమంలో దాదాపు 1500 మందికిపైగా సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రతి ఏటా సిబ్బందికి జీతభత్యాలు చెల్లిస్తూ క్రమం తప్పకుండా పన్నులు చెల్లిస్తూ, ఐటీ రిటర్న్ దాఖలు చేస్తున్న కల్కిభగవాన్ గత మూడేండ్లుగా పన్నులు చెల్లించడం లేదని, ఐటీ రిటర్న్స్ కూడా దాఖలు చేయడం లేదని సమాచారం. అలాగే సంస్థలకు ఉన్న కల్కి పేరును కూడా మార్చారు. 'ఏకం'తో పాటు పలురకాల కంపెనీలు, ట్రస్టీల పేర్లతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐటీ అధికారులు కల్కి ఆశ్రమంపై నిఘా పెట్టారు. చెన్నైలోని ప్రధాన కార్యాలయంతో పాటు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అనుబంధ ఆశ్రమాలు, కార్యాలయాలు, భూముల కొనుగోళ్లు, విరాళాల సేకరణలపై విచారణ చేపట్టినట్లు తెలిసింది. కల్కి భగవాన్‌గా చెప్పుకుం టున్న విజయకుమార్ ఆశ్రమ కార్యకలాపాలను ఏపీతో పాటు వివిధ రాష్ట్రాల్లో విస్తరించారు. కల్కి భగవాన్ తనతో పాటు భార్య పద్మావతిని దైవాంశ స్వరూపులుగా చెప్పుకునేవారు. వీరి ఆశ్రమానికి దేశంలోని ధనవంతులే కాకుండా విదేశీయులు, ఎన్ఆర్ఐలు క్యూ కట్టేవారు. కల్కి భగవాన్ సాధారణ దర్శనానికి రూ.5వేలు, ఇక ప్రత్యేక దర్శనం కావాలంటే రూ.25 వేలు వసూలు చేసేవారని ప్రచారం జరుగుతోంది. ఆధ్యాత్మికం, ధ్యానం శిక్షణ కార్యక్రమాల పేరుతో తరగతులు నిర్వహించేవారు. రెండు, మూడు రోజుల కాలపరిమితిని పెట్టి శిక్షణ ఇచ్చేవారు. ఇలా ఆశ్రమంలో రకరకాల కార్యక్రమాల పేరుతో వసూళ్లకు పాల్పడ్డా రని, భూముల కొనుగోళ్లపై అక్రమాలు జరిగాయని కల్కి భగవాన్‌పై అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆయనతో పాటు కల్కి కుమారుడు కృష్ణాజీపైనా పెద్ద ఎత్తున భూములు ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. మొత్తంగా ఆధ్యాత్మిక ముసుగులో అక్రమాలు అనేకం అని ఏకం రుజువు చేసింది.

టిఆర్ఎస్ ఛరిష్మాకు హుజూర్‌నగర్ పరీక్ష

పోటాపోటీగా ప్రచారం...దూసుకుపోతున్న పార్టీలు

ప్రధాన పోటీ కాంగ్రెస్,టిఆర్ఎస్ మధ్యే

గెలుపు కోసం నేతల తంటాలు

నల్లగొండ,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): తెలంగాణాలో హూజూర్ నగర్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అయిన టీఆరెస్‌కు ఎదురీత తప్పేలా లేదు. ప్రస్తుత రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలను చూస్తే రాజకీయ పరిశీలకులు అవుననే అంటున్నారు. అధికార పార్టీ నేతలు అక్కడే మకాం వేసి ప్రచారంచేసినా కార్యకర్తల్లో మాత్రం భయం వీడడం లేదు. ఏమవుతుందో ఏమో అన్న ఆందోళనలో ఉన్నారు.ప్రచారానికి శనివారం ముగింపు పడనుంది. సాయంత్రి 5గంటలకు ప్రచారం ముగియనుందగా సోమవారం 21న ఎన్నిక, 24న లెక్కింపు జరుగనుంది. మొత్తానికి హుజుర్ నగర్ ఉప ఎన్నిక ఆసక్తికరంగా జరుగుతుంది. అధికార పక్షం అవలంభిస్తున్న వైఖరికి తగిన బుద్ధి చెప్పాలన్న పంధాలో ప్రతిపక్ష పార్టీలు ఏకమయి ప్రచారంలో దూసుకుని పోతున్నారు. పోటీ ప్రధానంగా కాంగ్రెస్ టిఆర్ఎస్ మధ్యనే అని స్థానికులు కూడా అంగీకరిస్తున్నారు. అయినా బిజెపి ఏ మాత్రం తీసిపోకుండా ప్రచారంలో దూసుకుని పోతోంది. ఏదిఏమైనా సరే టీఆర్ఎస్‌ను ఈ ఎన్నిక ద్వారా దెబ్బతీయాలని ప్రతిపక్షాలు పట్టుదలగా ఉన్నాయన్న చర్చ జరుగుతోంది. హుజూర్ నగరర్‌లో సాగుతున్న ఉప ఎన్నికలో ఇప్పుడు పోటీ రెండు పార్టీల మధ్యనే మారిందన్నది బహిరంగ రహస్యం. టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యనే ప్రధాన పోటీ నెలకొని ఉంది. ఇక్కడ బీజేపీ, తెలుగుదేశం పార్టీలు కూడా నామినేషన్లు వేసినా.. ప్రచారంలోనే అవి వెనుకబడిపోయాయి. ప్రజలు కూడా కూడా కాంగ్రెస్, టీఆర్ఎస్ ల మధ్యనే ఎవరో ఒకరు అన్నట్టుగా ఉన్నట్టుగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో అధికార పార్టీ కాస్త నెగిటివిటీని ఫేస్ చేస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా పొలిటికల్ వార్ రూముల్లో అయితే చర్చ ఉత్కంఠంగా కొనసాగుతుంది. ఈ చర్చల్లో చాలా కీలకమైన అంశాలు చర్చకు వస్తున్నట్టు సమాచారం. తమ ఎమ్మెల్యేలు అందర్నీ లాక్కున్నారని కాంగ్రెస్ పగతో రగిలిపోతుంది. ఇప్పటికే ఈ పార్టీకి అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా లేకుండా చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో అంతో ఇంతో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న కాంగ్రెస్ గట్టి పోటీ ఇచ్చేందుకు సర్వసన్నద్ధం అవుతున్నట్టు తెలుస్తుంది. మరోవైపు బీజేపీ అధికార పక్షంపై ఒంటికాలుపై నిలబడుతోంది. ఆర్టీసీ కార్మికుల సమ్మె కారణంగా మద్దతునిస్తానన్న సిపిఐ పొత్తు ఉండదని చెప్పడం గమనార్హం. ఇలాంటి నేపథ్యంలో ఇప్పుడు హుజూర్ నగర్ ఉప ఎన్నిక పోరు ఆసక్తిదాయకంగా మారింది. ఎన్నిక మరో రెండు రోజుల్లో జరగనుంది. ఇకపోతే ప్రధాన పార్టీలతో పాటు పెద్ద ఎత్తున ఇండి పెండెంట్లు బరిలో దిగారు.ఇక హుజుర్ నగర్‌లో సీఎం కేసీఆర్ సభ రద్దు కావడం హస్తం గూటిలో మరింత జోష్ కనిపిస్తోందనే ప్రచారం జరుగుతోంది. అధికార పార్టీ ఓటమి కోసం లోపాయికారీ ఒప్పందాలు జరుగుతాయన్న చర్చ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికల సమయంలో.. తెలంగాణలోని కొన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలు లోపాయి కారీగా సహకరించుకున్నాయని తెలంగాణ రాష్ట్ర సమితి వాదిస్తూ ఉంటుంది. ఇక నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో.. బీజేపీ విజయానికి కాంగ్రెస్ పార్టీ సహకరించారని టీఆర్ఎస్ నేతలు అప్పట్లో విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు కూడా ఇక్కడా అదే ప్రచారం చేస్తున్నారు. అయితే ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉండబోతుందన్నది చూడాలి. దీనికి ముందుగా అన్నిపార్టీలు భారీగానే ముడుపులు ముట్టచెబుతున్నాయి. ఈ ఉప ఎన్నిక అన్ని రాజకీయ పార్టీలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారుతోంది. ఇందులో ప్రధానంగా అధికార టీఆర్ఎస్‌కు అసలైన సవాలుగానే నిలుస్తోంది. ఇక్కడ గెలవకపోతే.. అది ప్రభుత్వంపై వ్యతిరేకతగా నిలుస్తుందన్న భావనలో గులాబీ శ్రేణులు ఉన్నాయి.. ఇక సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోకపోతే.. తెలంగాణలో పరువు కూడా పోతుందన్న ఆందోళనలో కాంగ్రెస్ శ్రేణులు ఉన్నాయి. అలాగే.. ఈ ఉప ఎన్నికలో గెలిచి.. 2023 ఎన్నికలకు బంగారు బాట వేసుకోవాలని, లేనిపక్షంలో ఇప్పుడున్న పాజిటివ్ దెబ్బతింటుందన్న ఆలోచనలో బీజేపీ ఉంది. ఈ నేపథ్యంలో అధికార టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు నువ్వా..నేనా.. అన్నట్టుగా పోటీ పడడం ఖాయంగానే కనిపిస్తోంది. కానీ.. గులాబీ కోటలో కూడా ఎక్కడో ఆందోళన కనిపిస్తోంది. ఏం కొంచెం తేడా వచ్చినా.. అది ప్రభుత్వంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్న ఆందోళన కనిపిస్తోంది. అందుకే ఏమాత్రమూ ఛాన్స్ ఇవ్వకూడదన్న ఆలోచనలో ఆ పార్టీ నేతలు ఉన్నారు. 2018లో వచ్చిన ముందస్తు ఎన్నికల్లో ఉత్తమ్ కుమార్‌రెడ్డి సుమారు ఏడువేల ఓట్ల మెజార్టీతోనే గెలిచారు. పార్లమెంట్ ఎన్నికల్లో నాలుగు స్థానాల్లో విజయం సాధించిన తర్వాత బీజేపీ మరింత దూకుడు పెంచింది. హుజూర్‌నగర్లో కూడా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది.

ప్రతి రైతుకూ గిట్టుబాటు ధరలు అందాలి

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

కొనుగోళ్లు పకడ్బందీగా జరగాలి

సమీక్షలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

వరంగల్,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): వరి,ప్రత్తి తదితర పంటలకు గాను ప్రతి రైతుకు గిట్టుబాటు ధరలు కల్పించేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పని చేద్దామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఉన్నది రైతు ప్రభుత్వం. ప్రతి రైతు గిట్టుబాటు ధర పొందేలా ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటోంది. ధాన్యం, పత్తి కొనుగోళ్లు పకడ్బందీగా జరగాలని మంత్రి అన్నారు. మార్కెట్, కొనుగోళ్ల నిబంధనలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వరి, పత్తి కొనుగోలుపై వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల అవగాహన సదస్సులో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు అరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, కలెక్టర్లు ప్రశాంత్ పాటిల్, ఎం.హరిత, జెడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు, సొసైటీ చైర్మన్లు, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు, సీసీఐ, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్ల

'మహా'ఎన్నికల ప్రశాంతతకు..

సహాయసహకారాలు అందిస్తాం

■ తెలంగాణ సరిహద్దు జిల్లాలో 14 చెక్‌పోస్టులు

– ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. జోషి

హైదరాబాద్, అక్టోబర్18(ఆర్ ఎన్ఎ) : మహారాష్ట్రలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించ డానికి అవసరమైన సహాయ సహకా రాలు అందిస్తున్నట్టు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జోషి తెలిపారు. ఈనెల 21న జరిగే ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల ప్రధానకార్యదర్శులు, డీజీపీలు, నీ ఈవోలు, ఎక్సైజ్, ఆదాయపన్ను అధికారులతో కేంద్ర ఎన్నికల కమిషనర్ సునీల్ అరోరా ఇతర ఎన్నికల కమిషన్ అధికారులు ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో తెలం గాణ రాష్ట్రం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జోషి, డీజీపీ మహేందర్‌రెడ్డి, రెవెన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి సోమేష్‌కుమార్, సీఈవో రజత్‌కుమార్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి రాజీవ్ త్రివేది, అడిషనల్ డీజీ జితేందర్‌తో పాటు ఐటి అధికారులు పాల్గొన్నారు. సందర్భంగా సీఎస్ జోషి మాట్లాడుతూ మహారాష్ట్రలోని గడ్చిరోలి, నాందేడ్, చంద్రాపూర్, యావత్‌మాల్ జిల్లాలతో సరిహద్దు ఉందని, తెలంగాణ రాష్ట్రంలోని సరిహద్దు జిల్లాలల్లో 14 చెక్ పోస్టులు ఉన్నాయని తెలిపారు. మహారాష్ట్ర అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించామని, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సమన్వయంతో పనిచేస్తామన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు, కౌంటింగ్ రోజున ఉదయం 6గంటల నుంచి కౌంటింగ్ ముగిసే వరకూ డ్రై డే అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. డీజీపీ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్ర అధికారులతో సమన్వయంతో పనిచేస్తున్నామని, ఇప్పటికే పలు సమావేశాలు నిర్వహించామన్నారు. తెలంగాణ నుంచి 1800 మంది హోంగార్డ్స్ ను విధులకు పంపామ న్నారు. చెక్‌పోస్టులలో సీసీటివిలు ఏర్పాటుచేశామని తెలిపారు. సీఈవో రజత్ కుమార్ మాట్లాడుతూ పరిస్థితులన్నీకంట్రోల్‌లో ఉన్నాయని , అవసరమైన అన్నిచర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ప్రత్యర్థులపై నిందలు మోపడమే పనా?

– మోదీ ప్రభుత్వంపై మన్మోహన్ ఆగ్రహం

ముంబయి, అక్టోబర్18 (ఆ ర్ఎన్ఎ) : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంపై మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వం సమస్యలకు పరిష్కారాలను కనుగొనడానికి బదులు, తన ప్రత్యర్థులపై నిందలు మోపడంలో నిమగ్నమైందని దుయ్యబట్టారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఇటీవల మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ బ్యాంకుల సంక్షోభానికి కారణం మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్, భారతీయ రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అని ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై డాక్టర్ మన్మోహన్ సింగ్ గురువారం విలేకర్ల సమావేశంలో స్పందించారు. నిర్మల సీతారామన్ వ్యాఖ్యలను తాను చూశానని మన్మోహన్ సింగ్ చెప్పారు. కానీ ఆ వ్యాఖ్యలపై స్పందించాలనుకోవడం లేదన్నారు. అయితే ఎవరైనా ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దాలంటే, ముందుగా దాని రుగ్మతలను, వాటికి కారణాలను నిర్ధారించాలని చెప్పారు. ప్రభుత్వం తన ప్రత్యర్థులపై నిందలు మోపడంలో నిమగ్నమైందని, అందుకే ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవానికి దోహదపడే పరిష్కారాన్ని కనుగొనలేకపోతోందని చెప్పారు. పంజాబ్ అండ్ మహారాష్ట్ర సహకార బ్యాంకు కుంభకోణం గురించి ప్రస్తావిస్తూ, 16 లక్షల మంది ఖాతాదారుల సమస్యలను పరిష్కరి ంచాలని ప్రధాని మోదీని మన్మోహన్ సింగ్ కోరారు. ఈ బ్యాంకులో జరిగినది చాలా దురదృష్టకరమన్నారు. ఖాతాదారుల సమస్యలను పరిష్కరిం చాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ప్రధాన మంత్రి మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌లను కోరారు. భారత ప్రభుత్వం, ఆర్బీఐ, మహారాష్ట్ర ప్రభుత్వం కలిసికట్టుగా నమ్మకమైన, ఆచరణాత్మకమైన, సమగ్ర పరిష్కారాన్ని కనుగొనాలని కోరారు. డిపాజిటర్లు న్యాయం కోరుతున్నారని గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం వల్ల మహారాష్ట్రలో గత ఐదేళ్ళలో అత్యధిక ఫ్యాక్టరీలు మూతపడ్డాయని ఆరోపించారు.

ఆర్టీసీ సమ్మెకు ఉస్మానియా జెఎసి మద్దతు

ప్రగతిభవన్ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు

హైదరాబాద్,అక్టోబర్18 (ఆర్ఎ న్ఎ): ఆర్టీసీ సమ్మెకు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నేడు ప్రగతి భవన్ ముట్టడికి ఓయూ విద్యార్థులు బయల్దేరగా.. వారిని ఎన్‌సీసీ గేట్ దగ్గర పోలీసులు అడుపులోకి తీసుకున్నారు. ఆర్టీసీ సమ్మెకు మద్దతుగా విద్యార్థి సంఘాలు ర్యాలీ నిర్వహించాయి. తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మె 13వ రోజు కొనసాగుతోంది. ఆర్టీసీ కార్మికులతో పాటు వారికి మద్దతుగా ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, స్టూడెంట్ యూనియన్లు ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నాయి. ప్రగతి భవన్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులను పోలీసులు మధ్యలోనే అడ్డుకున్నారు. ఆర్ట్స్ కాలేజీ నుంచి ర్యాలీగా బయలు దేరిన ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, టీఎస్‌యూ, టీఎస్ఎఫ్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఓయూ క్యాంపస్‌లో భారీగా పోలీసు బలగాలను మోహరించి విద్యార్థులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చలో ప్రగతి భవన్ ముట్టడికి వామపక్ష పార్టీలు పిలుపునిచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కరీంనగర్‌లో ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావంగా మంత్రి గంగుల కమలాకర్ ఇంటిని ముట్టడికి విపక్ష నేతలు, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రయత్నించారు. సీపీఎం, సీపీఐ, ఏఐఎస్ఎఫ్ డీఐవైఎఫ్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ శిక్షణ కేంద్రానికి తరలించారు. అరెస్టు సమయంలో పరుష పదజాలంతో దూషించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, సీపీఎం నాయకులు పోలీస్ శిక్షణ కేంద్రంలో నిరసన చేపట్టారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం జోగిపేటలో ఆర్టీసీ కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. వీరికి దళిత సంఘాలు, సీపీఎం, బీజేపీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఆర్టీసీ జేఏసీ చేపట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌కు సంఘీభావంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద సామూహిక దీక్షను చేపట్టారు. రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ సామూహిక దీక్షను ప్రారంభించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి, ఆర్టీసీ జేఏసీ నేతలు దీక్షలో పాల్గొన్నారు.

కార్మికులతో చర్చలకు ప్రభుత్వం రావాలి: తమ్మినేని

హైదరాబాద్,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): ఆర్టీసీ కార్మికులు చర్చలకు సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వమే లేదని సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఆర్టీసీ కార్మికుల పోరాటం భవిష్యత్ పోరాటాలకు నాందని చెప్పారు. సీఎం కేసీఆర్ ఇప్పటికైన మొండివైఖరి వీడి చర్చలకు ఆహ్వానించాలని అన్నారు. ఆర్టీసీని 50 శాతం ప్రైవేటీకరణ చేస్తామనడం సరికాదని తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. కెసిఆర్ మొండి వైఖరి వీడాలన్నారు. ఇందిరాపార్క్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం సీఎం రాష్ట్రాన్ని దివాళా తీయిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని ఇద్దరు,ముగ్గురు పారిశ్రామికవేత్తలకు దోచిపెడుతున్నారన్నారు. ఆర్టీసీ నష్టాల్లో ఉంది అని పదే పదే చెబుతున్న సీఎం.. ఈ సంవత్సరం ప్రభుత్వ ఆదాయం ఎందుకు పడిపోయిందో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ సమ్మె విజయవంతం కోసం తెలంగాణ సమాజం మొత్తం అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు మొత్తం రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధానికి సిద్ధమవుతున్నారని, కేసీఆర్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ సమాజం మొత్తం ఏకమవుతున్నదని చెప్పారు. 19న జరిగే రాష్ట్ర బంద్ కు అందరూ సహకరించి విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.

విద్యుత్ సంస్థల్లో భారీగా పోస్టులు

వివరాలు వెల్లడించిన సంస్థ

హైదరాబాద్,అక్టోబర్18 (ఆర్ ఎన్ఎ): విద్యుత్తు సంస్థ టీఎస్ ఎస్‌పీడీసీఎల్‌లో భారీగా కొలువుల భర్తీ జరగనుంది. ఇందుకు పదవ తరగతి, ఐటీఐ, డిగ్రీ అర్హతలుండాలి. జూనియర్ లైన్‌మెన్, జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్, జూనియర్ పర్సనల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి వేర్వేరుగా నోటిఫికేషన్లు జారీ అయింది. మొత్తం 3,025 ఖాళీలను ప్రకటించింది. ఈ పోస్టుల భర్తీకి కొద్ది రోజుల క్రితమే ప్రకటన జారీ అయింది. అప్పట్నుంచి నిరుద్యోగులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూ స్తున్నారు. ఇప్పుడు వేర్వేరు నోటిఫికేషన్లు వచ్చాయి. ఆసక్తిగల అభ్యర్థులు సంబంధిత వెబ్‌సైట్‌లలో నోటిఫికేషన్ మాడొచ్చు. పేపీఓ, జేఎల్ఎం పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తు పక్రియ ఈ నెల 22 న, జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులకు ఈ నెల 31న దరఖాస్తు పక్రియ ప్రారంభం కానుంది. ఈ నోటిఎ? కేషన్లకు సంబం ధించిన వివరాలిలా ఉన్నాయి. మొత్తం ఖాళీలు – 3,025 కాగా అందులో జూనియ్ర్ లైన్‌మెన్ – 2,500, జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ – 500, జూనియర్ పర్సనల్ ఆఫీసర్ – 25 ఉన్నాయి. జేపీఓ, జేఎల్ఎం పోస్టులకు ఫీజు చెల్లింపు ప్రారంభ తేదీ ఈ నెల 21గా నిర్ణయించారు. జేపీఓ, జేఎల్ఎం పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తు పక్రియ ప్రారంభ తేదీ 22గా నిర్ణయించారు. ఫీజు చెల్లించడానికి చివరి తేదీ – నవంబర్ 10, సాయంత్రం 5 గంటలు అని తెలిపారు. రఖాస్తులకు చివరి తేదీ – నవంబర్ 10హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ – డిసెంబర్ 5. పరీక్ష తేదీ – డిసెంబర్ 15.

నేటి నుంచి రెండు రోజులపాటు అటవీశాఖ వర్క్‌షాప్

హైదరాబాద్, అక్టోబర్ 18:తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అటవీ శాఖాధి కారులతో అర్ధ–సంవత్సర సమీక్ష మరియు మిగిలిన ఆరు నెలలకు ప్రణాళిక కోసం ఏర్పాటు చేసిన రెండు రోజుల వర్క్‌షాప్ ను ముఖ్య అతిథిగా హాజరై రేపు ఉదయం ప్రారంభించనున్నారు. ఇటీవల కాలంలో విస్తారంగా కురిసిన వర్షాలను ఉపయోగించుకొని అటవీశాఖ చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించనున్నారు. అలాగే గౌరవ ముఖ్య మంత్రి నిర్దేశిం చిన "ముప్పై రోజుల ప్రణాళిక" లో భాగంగా అటవీ శాఖ చేపట్టిన కార్యక్రమాల గురించి సమీక్షించనున్నారు.

రానున్న ఆరు నెలల్లో అటవీశాఖ చేపట్టవలసిన అంశాలపై చర్చించి, వాటి అమలుపై మార్గ నిర్దేశనం చేయనున్నారు. ముఖ్యంగా డిసెంబర్ నుంచి మే వరకు అడవులలో నిప్పు పడకుండా తీసుకొనవలసిన నివారణ చర్యలపై చర్చించే అవకాశం వుంది. ఈ వర్క్‌షాప్ లో అటవీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజేశ్వర్ తివారి, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టరు పి. రఘువీర్, అటవీ శాఖ ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి ఆర్. శోభ, మునీంద్ర, స్వర్గం శ్రీనివాస్, సర్కిల్, జిల్లా మరియు డివిజన్ అటవీ అధికారులు తదితరులు పాల్గొననున్నారు. వృధ్వీ రాజు, అటవీ అకాడమీ సంచాలకులు ఈ కార్యశాల నిర్వహణ తదితర అంశాల సమన్వయాన్ని చేస్తున్నారు.

ఓం అని కాకుండా మరేం రాయాలి

– రాహుల్‌పై రాజ్‌నాథ్ ఆగ్రహం

చండీగఢ్, అక్టోబర్18(ఆర్ఎన్ఎ) : మాజీ కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఫ్రాన్స్‌లో తొలి రాఫెల్ యుద్ధ విమానాన్ని అందుకున్న సందర్భంగా తాను 'ఆయుధ పూజ' నిర్వహించడాన్ని ఎలా ప్రశ్నిస్తారంటూ ధ్వజమెత్తారు. హర్యానాలో గురువారం జరిగిన ఓ ర్యాలీలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. రాఫెల్ యుద్ధ విమానంపై నేను 'ఓం' అని రాసినప్పుడు.. అలా ఎందుకు రాశారంటూ కొందరు విమర్శలు చేశారు. విమానంపై ఓం అని కాకుండా మరేమని రాసి ఉండాల్సిందో చెప్పాలని రాహుల్ గాంధీని అడుగుతున్నా అంటూ ప్రశ్నించారు. విజయదశమి సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించడం ఓ సంప్రదాయమన్నారు. కాగా కోట్లాది రూపాయల విలువైన రాఫెల్ ఒప్పందంపై బీజేపీ నేతలకు 'అపరాధ భావం' ఉన్నందునే... తొలి రాఫెల్ విమానాన్ని అందుకునేందుకు రాజ్‌నాథ్ ఫ్రాన్స్ వెళ్లారంటూ రాహుల్ గాంధీ ఇటీవల పేర్కొన్న సంగతి తెలిసిందే. రాఫెల్ ఒప్పందం బీజేపీ నేతలను ఇప్పటికీ వెంటాడుతూనే ఉంది. తొలి రాఫెల్ యుద్ధ విమానాన్ని అందుకునేందుకు రాజ్‌నాథ్ ఎందుకు ఫ్రాన్స్ వెళ్లాల్సి వచ్చిందంటూ రాహుల్ ఇటీవల ప్రశ్నించారు.

సంక్షేమపథకాల అమలుతోనే సామాజిక మార్పు

పథకాల అమలుపై సమీక్షించిన కొప్పుల

హైదరాబాద్,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): సంక్షేమ పథకాల అమలు ద్వారానే సామాజిక మార్పు, సామాజిక న్యాయం సాధిస్తున్నామని ఎస్సీ, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఎస్సీడెవలప్‌మెంట్, మైనారిటీ సంక్షేమ శాఖలు అమలుచేస్తున్న వివిధ పథకాలు, అభివృద్ధి పనులపై ఆయన సమీక్ష జరిపారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ మైనారిటీల సాధికారత, వారి పురోగతికి ప్రాధాన్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యావంతులైన నిరుద్యోగ యువతకు నూతన నైపుణ్యాలతో శిక్షణను ఇచ్చి ఉపాధి అవకాశాలు మెరుగు పడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీలను ప్రభుత్వగ్యారంటీలతో వేలాది మందికి కార్లను అందించి స్వయం ఉపాధి కల్పించామని మంత్రి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ విధంగా రుణాలు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. సంక్షేమశాఖ నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలల్లోనూ, వసతి గృహాల్లోనూ విద్యార్థులకు, ఉపాధ్యాలకు సంబంధించి బయోమెట్రిక్ విధానాన్ని పూర్తిచేయాలని సూచించారు. ఎస్సీలు చిన్న , మధ్య తరహా పరిశ్రమల స్థాపన కోసం చేపట్టాల్సిన చర్యలపై త్వరలోనే ఆయా సంస్థలతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందలేదన్న ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని అధికారులకు ఉద్బోధించారు.

ఆర్టీసీ సమ్మెవేళ క్యాబ్ డ్రైవర్ల షాక్

డిమాండ్ల కోసం ఆందోళన బాట

హైదరాబాద్,అక్టోబర్18 (ఆర్ ఎన్ఎ): తెలంగాణలో ఓ వైపు ఆర్టీసీ సమ్మె కొనసాగుతున్న సమయంలో ఓలా, ఊబర్ క్యాబ్ డ్రైవర్లు ప్రయాణికులకు మరో షాక్ ఇవ్వబోతున్నారని సమాచారం. ఓలా, ఊబర్, వివిధ ఐటీ కంపెనీలలో పనిచేస్తున్న క్యాబ్ డ్రైవర్లు అక్టోబర్–19, 2019 నుంచి నిరవధిక నిరాహార దీక్షకు సిద్ధం అయ్యారు. వివిధ డిమాండ్లతో వారు సమ్మెకు దిగుతున్నారు. దాదాపు 50వేల క్యాబ్ లో ఈ సమ్మె కారణంగా నిలిపోనున్నాయి అని అంచనా. ట్రాన్స్ పోర్ట్ డిపా÷–టం÷–మెంట్ కి తమ డిమాండ్ల లిస్ట్ ను గతంలో అందించామని తెలంగాణ స్టేట్ ట్యాక్సీ, డ్రైవర్స్ జేఏసీ చైర్మన్ షేక్ సలాలుద్దీన్ తెలియచేసారు. అదేవిధంగా ఊబర్, ఐటీ కంపెనీలకు కూడా డిమాండ్ ల లిస్ట్ ఇచ్చినట్లు సలాలుద్దీన్ తెలియ చేసారు. ÷లోమీటరుకు కనీసం 22 రూపాయల ఛార్జీలు వసూలు చేయడం ద్వారా మెరుగైన జీవన పరిస్థితులు, పని ప్రమాణాలను నిర్ధారించడానికి ఉబెర్, ఓలా క్యాబ్‌లు మరియు ఇతర టాక్సీ అగ్రిగేటర్ సేవలను అమలు చేయడం వంటివి వారి డిమాండ్ లతో సమ్మెలో దిగ్గుతున్నారు ఓలా, ఊబర్ డ్రైవర్లు. డ్రైవర్లందరికీ కనీస వ్యాపార హామీని నిర్ధారించేలా అగ్రిగేటర్ మార్కెట్ ప్రదేశాలకు అనుసంధానించబడిన క్యాబ్‌ల సంఖ్యపై పరిమితి విధించడం వంటివి కూడా డిమాండ్లలో ఉన్నాయి అని సమాచారం. ఇక సమ్మెలోకి ఓలా, ఊబర్ డ్రైవర్లు దిగితే ప్రజల పరిస్థితి ఏంటో మరి అర్థం కానీ పరిస్థితుల్లో ఉన్నారు ప్రజలు. ఈ సమ్మెతో తెలంగాణ సర్కార్ ఏమి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరి. ఓలా, ఊబర్ డ్రైవర్లు సమ్మెకు ఆ పార్టీ వాళ్ళ మద్దతు పలుకుతారో చూడాలి మరి. ఈ రెండు సమ్మెల ఎఫెక్ట్ ఉప ఎన్నికలకు ఏమైనా ఎఫెక్ట్ ఇస్తుందా.. ఇప్పటికైనా తెలంగాణ సర్కార్ ఒక నిర్ణయం తీసుకొని సమస్యలను తీరుస్తే బాగుంటుంది.

కాంగ్రెస్ మూలాలు ఇంకా బలంగానే ఉన్నాయి: శరద్ పవార్

ముంబై,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): కీలకమైన అసెంబ్లీ ఎన్నికల యుద్ధం నుంచి కాంగ్రెస్ పారిపోయిందన్న విమర్శలపై ఆ పార్టీ చిరకాల మిత్రుడు, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ స్పందించారు. యుద్ధరంగం నుంచి కాంగ్రెస్ పారిపోయిందన్న విమర్శను ఆయన ఖండించారు.

'కాంగ్రెస్ నీరసించిపోలేదు. కార్యక్షేత్రంలో చాలా తీవ్రంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ మూలాలు చాలా బలంగా ఉన్నాయని, కొన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ చాలా బలంగా పనిచేయడానికి తాను ప్రత్యక్షంగా చూశానని ఆయన తెలిపారు. కాంగ్రెస్, ఎన్సీపీలు ఎన్నికల రంగంలో అలసిపోయాయి అన్న సుశీల్ షిండే వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. తాము అలసిపోలేమని, షిండేనే అలిసిపోయాడు అని కౌంటర్ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ... ఒక్క పవార్ తప్ప, ఎన్నికల కార్యక్షేత్రంలో ఏ ప్రతిపక్ష నేతా పాల్గొనడం లేదు. యుద్ధరంగాన్ని విడిచి పారిపోయారని విమర్శించిన విషయం తెలిసిందే.

రిటైర్డ్ టీచర్లకు ఆహ్వానం

నిర్మల్,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): గిరిజన సంక్షేమ పాఠశాలలు, కళాశాలలు, డిగ్రీ విద్యా సంస్థల్లో పనిచేసే అధ్యాపకుల పనితీరును అంచనా వేసేందుకు విద్యాశాఖలో పని చేసి రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రిన్సిపాళ్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురుకులం ఆర్‌సీవో కొత్తూరి లక్ష్మయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

2019–20 విద్యా ప్రమాణాలను గుర్తించి బలోపేతం చేసేందుకు రిటైర్డ్ అయిన కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయ ఉద్యోగులు, రాష్ట్ర విద్యాశాఖలో పనిచేసిన వారు ఆయా స్జబెక్ట్‌ల వారీగా రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయంలో ఈనెల 21లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

నియమితులైన వారికి తగిన పారితోషికం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఏఆర్‌సీవో 9441094493 ద్వారా తమను సంప్రదించాలని తెలిపారు.

రూల్ అతిక్రమిస్తే రూ.4వేలు ఫైన్

■ నవంబర్ 4 నుంచి సరి– బేసి విధానం అమల్లోకి

■ అత్యుత్తమ స్థాయిలో ఉన్నవారికి మినహాయింపు

■ ఇతర రాష్ట్రాల నుంచి ఢిల్లీకి వచ్చే వాహనాలకు నిబంధనలు వర్తిస్తాయి

– వెల్లడించిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

న్యూఢిల్లీ, అక్టోబర్18(ఆర్ఎన్ఎ) : దేశ రాజధానిలో పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు నవంబర్ 4 నుంచి 15 వరకు వాహనాలకు సరి – బేసి విధానం అమలు చేస్తున్నట్టు ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ వెల్లడించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ విధానం అమలులో ఉన్న కాలంలో రోజూ ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు మొత్తం 12 గంటల పాటు ఈ విధానం అమలులో ఉంటుందని స్పష్టంచేశారు. ఈ సరి– బేసి సంఖ్యల విధానం తనతో సహా మొత్తం ఢిల్లీ మంత్రులందరికీ వర్తిస్తుందని స్పష్టంచేశారు. ఎవరైనా దీన్ని అతిక్రమిస్తే రూ.4వేలు జరిమానా విధించనున్నట్టు హెచ్చరించారు. 2016లో రూ.2000గా ఉన్న ఈ జరిమానాను రూ.4వేలకు పెంచారు. నవంబర్ 10 రోజున దీనికి మినహాయింపు ఉంటుందన్నారు. అయితే, ఈ విధానం కేవలం నాలుగు చక్రాల వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని.. ద్విచ్రవాహనాలకు కాదన్నారు. ఇదిలా ఉంటే రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్లు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు దీన్నుంచి మినహాయింపు ఉంటుందని కేజీవ్రాల్ స్పష్టంచేశారు. వీరితో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఎన్నికల సంఘం కమిషనర్, కాగ్ అధిపతి, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్, లోక్‌సభ డిప్యూటీ స్పీకర్, లెఫ్టినెంట్ జనరల్, హైకోర్టు న్యాయమూర్తులు, లోకాయుక్తలను ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇస్తున్నట్టు తెలిపారు. అలాగే, అంబులెన్స్‌లు, ఆర్మీ, పారామిలటరీ బలగాల వాహనాలు, పైలట్లు, ఎంబసీ ప్రతినిధులు, ఎస్పీజీ భద్రత ఉండే వాహనాలను మినహాయింపు ఇచ్చినట్లు తెలిపారు. మహిళలు నడిపే వాహనాలతో పాటు భద్రతా అధికారులు, పాఠశాల ఏకరూప దుస్తులతో వెళ్లే చిన్నారుల వాహనాలు, ప్రత్యేక అవసరాలు కల్గిన వారి వాహనాలు ఈ విధానాన్ని పాటించాల్సిన అవసరం లేదని కేజ్రీవాల్ తెలిపారు. సరి – బేసి విధానం నవంబర్ 4వ తేదీ నుంచి 15వ తేదీ వరకు అమల్లో ఉండనుందన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ఢిల్లీకి వచ్చే వాహనాలకు కూడా ఈ నిబంధన వర్తిస్తుందని సీఎం కేజీవ్రాల్ స్పష్టం చేశారు.

సావర్కర్ భారత రత్నకు అర్హుడు

■ వ్యతిరేకించిన వారు దేశ మనోభావాలతో చెలగాటమాడుతున్నట్లే

– కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా

న్యూఢిల్లీ , అక్టోబర్18(ఆర్ఎన్ఎ) : వీర్ సావర్కర్‌కి భారత రత్న వ్యతిరేకించే వారిపై కేంద్ర హోంమంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా తీవ్రంగా మండిపడ్డారు. సావర్కర్‌కి భారత రత్నను ఇవ్వాల్సిందే వారు 'దేశ మనోభావాల'తో చెలగాటవాడుతున్నట్లే అని మండిపడ్డారు. అంతేకాకుండా తీవ్ర పాపానికి ఒడిగడుతున్నారని ధ్వజమెత్తారు. ఓ జాతీయ ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ... 'సావర్కర్ వారసత్వంతో వాదించే వారు దేశ ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నట్లే. దేశ ప్రజలు సావర్కర్ వారసత్వం నుంచి ప్రజలు స్ఫూర్తి పొందకుండా, పాపానికి ఒడిగడుతున్నారని వ్యాఖ్యానించారు. సావర్కర్ అరెస్టైన సందర్భంలో జైల్లో ఆయన చేసిన హింస గురించి ప్రశ్నించగా... సావర్కర్ లాంటి దేశభక్తులు చాలా తక్కువ మందే ఉంటారు. దేశం కోసం ప్రాణాలిచ్చే సావర్కర్ లాంటి కుటుంబాలు కూడా చాలా తక్కువ అని అమిత్‌షా అన్నారు. జైల్లో సావర్కర్ అంతటి హింసను అనుభవించిన వారు కూడా మరొకరు లేరన్నారు. పీచు నుంచి కొబ్బరి నూనెను తీయమని పోలీసులు ఆయన్ను హింసించే వారని షా అన్నారు. అంతేకాకుండా ఇద్దరు అన్నదమ్ములు దాదాపు 12ఏళ్లు ఒకే జైల్లో ఉన్నా, ఒకరి ముఖం ఒకరు చూసుకోకుండా ఉన్న వ్యక్తులు కూడా ఎవ్వరూ లేరని స్పష్టం చేశారు. అనేక దఫాలుగా బ్రిటీష్ వారు సొమ్మును దోచుకున్న కుటుంబాలు కూడా దేశం

గ్రామ సమస్యలపై ఇక అధికారుల దృష్టి

ప్రణాళిక విజయంతో మరింత ఉత్సాహంగా ముందుకు

నిజామాబాద్,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): అధికారులంతా పల్లెబాట పట్టారు. ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో గ్రామస్థాయిలో ద్వారా తెలుసుకునే ప్రయత్నాలు చేసారు. ప్రధానంగా రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాలపై దృష్టి కేంద్రీకరించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చేసిన ప్రయత్నాఉల ఫలించాయి. ప్రజలను భాగస్వాములను చేయడంతో ఇప్పుడు వారిలో చైతన్యం వచ్చింది. ఏయే గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేస్తారో షెడ్యూల్ ఇవ్వాలని జేసీకోరారు. దీంతో అధికారులు షెడ్యూలు ఖరారు చేస్తున్నారు. సమస్యలను అధ్యయనం చేసి నివేదిక సమర్పిస్తారు. అధికార యంత్రాంగం మరింత పరిపాలన సౌలభ్యం కనిపించేలా పని చేయాలని కలెక్టర్ ఆదేశించడంతో వీరంతా గ్రామాల్లోకి పాలన తీసుకుని వెళ్లాలని నిర్ణయించారు. ప్రతీ శాఖాధిపతి తన పరిధిలో గ్రామ సందర్శన చేయాలని అన్నారు. ప్రతీ సోమ, శనివారాల్లోనే సంబంధిత హెడ్ క్వార్టర్లలో అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతీ సోమవారం జిల్లా కేంద్రంలో జరిగే ప్రజావాణికి హాజరై మంగళవారం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే సంబంధిత అధికారులను మండల స్థాయిలో జరిగే ప్రజావాణిలో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని తెలిపారు. ఏ మండలం, గ్రామం, వీధితో సహా సమస్య తెలుసుకున్న విధం, పరిష్కారానికి తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు నివేదించాలని సూచించారు. మళ్లీ సమస్యలు ఉత్పన్నమైతే సంబంధిత అధికారికి షోకాజ్ నోటీసులిస్తామని హెచ్చరించారు. దీంతో తాసిల్దారు స్థాయిలో మండల సమస్యలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు.

పుణె తరహాలో అనుమతులకు కసరత్తు

-గ్రేటర్‌పై కెటిఆర్ ప్రత్యేక దృష్టి

హైదరాబాద్,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): గ్రేటర్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు తావు లేకుండా ప్రణాళికా బద్ద నిర్మాణాలకు మాత్రమే ఇక అనుమతి ఉంటుంది. ఇందుకోసం ఆర్కిటెక్టులు, పట్టణ ప్రణాళికాధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించి కొత్త విధానంపై అవగాహన కల్పిస్తారు. భవననిర్మాణ అనుమతుల్లో ఆధునిక సాంకేతికతతో రాబోతున్న కొత్త విధానం వల్ల దరఖాస్తుదారులకు ఇప్పుడున్న ఇబ్బందులు తొలగుతాయని అధికారులు చెబుతున్నారు. అదే సమయంలో అక్రమ నిర్మాణాలను అరికట్టడంతోపాటు, అనుమతి ప్లాన్‌ను అతిక్రమించిన నిర్మాణాలను తేలిగ్గా గుర్తించవచ్చంటున్నారు. నాలాలు, చెరువుల కబ్జాలను చాలా వరకు అరికట్టే వీలుంటుంది. అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించకుండా అడ్డదారులు వెతికే అధికారులనూ బల్దియా కేంద్ర కార్యాలయం పసిగట్టే అవకాశం ఉంది. ఇటీవల బిల్డర్లు ఇచ్చిన సూచనలు,పరిశీలించిన అంశాల మేరకు పురపాలక మంత్రి కెటిఆర్ కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. నిర్ణీత గడువులోపు అనుమతులు జారీ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. నిర్మాణ అనుమతులకు నూతన విధానాన్ని ప్రవేశపెట్టేందుకు బల్దియా కసరత్తు చేపట్టింది. ప్రస్తుతం అనుమతుల జారీలో జాప్యం, అవినీతిని పూర్తిస్థాయిలో నివారించేందుకు నెల రోజుల్లో కొత్త పక్రియను ప్రారంభిస్తున్నట్లు బల్దియా ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి తెలిపారు. ఇప్పటి వరకు పరిమిత సేవలతో ఆన్‌లైన్ విధానం పనిచేస్తోంది. దీనికి నరికొత్త సాంకేతికతను జోడించి పుణె నగర పాలక సంస్థ తరహాలో... దరఖాస్తుదారు జీహెచ్ఎంసీ కార్యాలయానికి వెళ్లకుండానే భవన నిర్మాణ అనుమతి పొందేలా అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. పుణె, ముంబయి నగరాల్లోని పట్టణ ప్రణాళిక విభాగం అనుసరిస్తున్న విధానాల్ని ఇటీవల సీసీపీ దేవేందర్‌రెడ్డి పరిశీలించారు. అక్కడి పారదర్శక విధానాల్ని బల్దియాలోనూ ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. అవసరమైతే మార్పులు, చేర్పులు సూచిస్తారు. ఈ దశ నుంచి దరఖాస్తుదారుకు ఇబ్బందులు మొదలవుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. ప్లాన్‌ను ఎక్కడి నుంచైనా జీహెచ్ఎంసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి సక్రమంగా ఉందా లేదా అని పరిశీలించుకునే అవకాశం కల్పించేందుకు జీహెచ్ఎంసీ తాజాగా నిర్ణయం తీసుకుంది.

సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం : బిజెపి

నిజామాబాద్,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పాలకులు పట్టించుకోవడం లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి అన్నారు. రైతులను ఆదుకునేందుకు కేంద్రం రూ.760 కోట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తే వాటిని ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఎంతమంది రైతులకు పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేశారో చెప్పాలన్నారు. అతివృష్టి, అనావృష్టితో జిల్లాలో తీవ్రమైన కరవు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు తనిఖీలు చేసి కరవు మండలాలను ప్రకటించి నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి పంపించకుండా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని అన్నారు. రోజుల తరబడి సచివాలయానికి రాకుండా కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. పరిపాలన మొత్తం కేసీఆర్ కుటుంబం చుట్టు తిరుగుతుందని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని చెప్పిన కేసీఆర్ ఎంతమంది పేదలకు ఇచ్చారని ప్రశ్నించారు. హామీలను తుంగలో తొక్కడం, ప్రశ్నిస్తే ఎదురుదాడి చేయడం అలవాటు చేసుకున్నారని అన్నారు.

పెరగనున్న ధాన్యం దిగుబడి

అంచనా మేరకు కొనుగోళ్లకు ఏర్పాట్లు

కరీంనగర్,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): ఈ ఖరీఫ్‌లో ధాన్యం దిగుబడి పెరగనుందని అంచనా వేస్తున్నారు. ఖరీఫ్ ఆరంభంలో వర్షాలు ఉండడంతో ఎక్కువ విస్తీర్ణంలో లక్ష హెక్టార్లలో వరి సాగు కాగా నెల రోజుల కిందట కురిసిన వర్షాలతో పంట దెబ్బతింది. గత విధానాలకు స్వస్తి పలుకుతూ కొనుగోలు కేంద్రాల్లో ఆధునిక పరిజ్ఞానం వినియోగించాలని నిర్ణయించి గతేడాది నుంచి రైతు ఖాతాల్లో డబ్బులను జమ చేస్తున్నారు. అధికారులు మహిళా సంఘాలకు ట్యాబ్‌లను అందజేయగా కొనుగోళ్లలో వివరాల క్రోడీకరణ, బ్యాంకు ఖాతాల సేకరణ వంటి అంశాలలో తర్ఫీదు ఇచ్చారు. అంతా ఆన్‌లైన్‌లోనే చేయనున్నారు. దీంతో ఎలాంటి అక్రమాలకు తావుండదు. కొత్త జిల్లాలు ఏర్పడినప్పటికీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం, మక్కల కొనుగోళ్లు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సిబ్బంది కొరత, అధికారులు కొత్తవారు కావడం వంటి తదితర కారణాలతో ఈసారికి ప్రస్తుత ఏడు జిల్లాల్లో ఉన్నా పూర్వపు కరీంనగర్‌లోనే కొనుగోళ్లు చేపట్టనున్నారు. వరి కోతలు ప్రారంభంకాగా మొక్కజొన్న పలు ప్రాంతాల్లో ఇప్పటికే చేతికి వచ్చాయి. ఈనెల 24లోగా కేంద్రాలను ప్రారంభించేందుకు పౌరసరఫరాల శాఖ అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. డబ్బుల చెల్లింపులో ఆలస్యం లేకుండా చెల్లింపులు వేగవంతంగా జరిగేలా ఆధునిక పరిజ్ఞానం వినియోగిస్తోంది. ఇప్పటికే మహిళా సంఘాలకు ట్యాబ్‌లు అందజేసి శిక్షణనిస్తున్నారు. ప్రతిసారి అక్టోబర్ మొదటివారంలో కొనుగోళ్లు చేసే యంత్రాంగం ఈసారి ఆలస్యం చేయడం అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తోంది.

సిద్దిపేట పరిధిలో పక్కాగా ధాన్యం సేకరణకు ప్లాన్

సిద్దిపేట,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): కొత్తగా ఏర్పడ్డ సిద్దిపేట జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పక్కాగా ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్ రావులునిత్యం సమీక్షించే పరిస్థితులు ఉండడంతో పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నారు. మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు ఏర్పాట్లను పరిశీలించారు. డీఆర్‌డీఏ పీడీ కూడా ఐకేపీ సిబ్బందిని సమన్వయం చేసే పనిలో నిమగ్నం అయ్యారు. ఉత్పత్తుల్ని ఎండబెట్టి కేంద్రాలకు తేవాలని, నాణ్యత ప్రమాణాలతో ఉంటే మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని అధికారులు ప్రకటించారు. జిల్లాలోని పది వ్యవసాయ మార్కెట్లతో పాటు కొండపాకలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో, మరో 25 చోట్ల ఐకేపీ ఆధ్వర్యంలో మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. మంగళవారం పది చోట్ల ప్రారంభించేందుకు ఐకేపీ కసరత్తు చేస్తోంది. ఇక ఐకేపీ ద్వారా ఈ సీజన్‌లో ప్రభుత్వం సిద్దిపేట జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనుంది. ఇక మొక్కజొన్న ఎంత మేరకు వస్తే అంత తీసుకోవడానికి ప్రణాళిక రూపొందించారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించకనే ప్రమాదాలు

షాద్‌నగర్ ప్రమాదానికి అదే కారణం: డిసిపి

హైదరాబాద్,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): ప్రమాదాల నివారణకు వాహనదారులు స్వీయనియంత్రణ పాటించాలని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి ఎస్ ఎమ్ విజయ్ కుమార్ సూచించారు. షాద్ నగర్ పిఎస్ పరిధిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు కోల్పోయారు. కాగా మరో నలుగురు యువకులు గాయపడ్డారు. హైదరాబాద్ లోని టిసిఎస్ కంపెనీ లో పనిచేస్తున్న ఎనిమిది మంది ఉద్యోగులు వారిలో ఒకరైన స్నేహితుడి సోదరి వివాహానికి హాజరయ్యేందుకు గచ్చిబౌలిలో అద్దెకు తీసుకున్నఓ ప్రై వేటు వాహనంలోవెళుండగా చతన్‌పల్లి గేట్ దగ్గరకు చేరుకుంటుండగా ఎడమ వైపు నుండి వస్తున్న లారీనీ ఓవర్ టెక్ చేయబోయి వాహనం అదుపుతప్పి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో కారు నడుపుతున్న లోకేష్ అధిక వేగంకారణంగా వాహనాన్ని నియంత్రించలేక పోయాడు. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. మరికొందరు గాయపడ్డారు. ఈ ప్రమాదంలో డ్రైవర్, అతని పక్కన కూర్చున్న వ్యక్తి ఇద్దరు సీట్ బెల్టు ధరించడం వల్ల స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

కారు వెనుక సీటులో కూర్చున్న ఇద్దరు వ్యక్తులు సీటు బెల్టు ధరించని కారణంగా ప్రమాద సమయంలో విండ్ షీల్డ్ ద్వారా బయటకు ఎగిరిపడి తీవ్రగాయాలతో మరణించారు. వాహనంపై నియంత్రణ లేకపోవడం, డ్రైవింగ్ నైపుణ్యాలు లేకపోవడం మరియు ఓవర్ స్పీడింగ్ / రాష్ డ్రైవింగ్ ఈ ప్రమాదానికి ముఖ్య కారణాలు అని డిసిపి అన్నారు. ఏదేమైనప్పటికీ ఈ ప్రమాదంలో ముగ్గురి విలువైన ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబానికి విషాదాన్ని మిగిల్చారు. రహదారులపై కారు లో ప్రయాణిస్తున్న వారందరూ సురక్షితంగా ఉండేందుకు తప్పనిసరిగా సీట్ బెల్టులు ధరించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏ వాహనాన్ని అధిగమించవద్దని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు సలహా ఇస్తున్నారు.

అక్వైర్డ్ ఇన్ఫెక్షన్ల (హెచ్ఏఐ) అవగాహన కోసం 'హీల్-ఓ-నోమిక్స్' నిర్వహించిన బిడి-ఇండియా

హైదరాబాద్, అక్టోబర్ 18 హాస్పిటల్-అక్వైర్డ్ ఇన్ఫెక్షన్ల (హెచ్ఏఐ) సంఖ్య మన దేశంలో తీవ్రమవుతున్న నేపథ్యంలో, వాటిని నిరోధించే మార్గాల గురించి నిపుణులు చర్చించారు. ప్రముఖ మెడికల్ టెక్నాలజీ కంపెనీగా ప్రసిద్ధి చెందిన బిడి-ఇండియా ఇటీవల 'హీల్-ఓ-నోమిక్స్' అనే కార్యక్రమం నిర్వహించింది. ఆశించిన ఖర్చుతో మెరుగైన ఆరోగ్య ఫలితాలు సాధించే క్రమంలో ఊయాలను అడ్డుకోవడానికి ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడం గురించి చర్చించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఊంఎలకు సంబంధించిన సమస్యలను ఎదుర్కోవడంలో నైపుణ్యాల, తెలియజేయడంలో భాగంగా, ఇంటర్నేషనల్ నోసోకోమికల్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ కన్సార్టియం (ఐఎన్ఐసిసి) ప్రెసిడెంట్ డాక్టర్ విక్టర్ ఆ రోసెన్థాల్ మాట్లాడుతూ, సాంక్రమిక రోగ శాస్త్రం మరియు రక్త ప్రవాహ ఇన్ఫెక్షన్ల (బిఎస్ఐ) నిరోధానికి సంబంధించి తన పరిజ్ఞానం పంచుకున్నారు.

నోసోకోమియల్ ఇన్ఫెక్షన్లుగా కూడా పిలిచే హాస్పిటల్-అక్వైర్డ్ ఇన్ఫెక్షన్లు అనేవి హాస్పిటల్ సిబ్బంది, పేషెంట్లు, కలుషిత పరికరాలు మరియు వస్త్రాల ద్వారా సంక్రమిస్తాయి. అధిక ఆదాయ దేశాల్లో హాస్పిటల్‌లో చేరే ప్రతి 100 మంది పేషెంట్లలో ప్రతి సందర్భంలోనూ ఏడు మంది, తక్కువ మరియు మధ్య స్థాయి ఆదాయ దేశాల్లో 10 మంది ఆరోగ్య సంరక్షణ సంబంధిత ఇన్ఫెక్షన్ల (ఊంఎ)లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ వాటికి గురవుతున్నారు.

ఇంటర్నేషనల్ నోసోకోమికల్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ కన్సార్టియం ప్రెసిడెంట్ డాక్టర్ విక్టర్ ఆ రోసెన్థాల్ మాట్లాడుతూ, "గడచిన కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలో హాస్పిటళ్లలో చేరుతున్న పేషెంట్లకు హెల్త్ కేర్ అక్వైర్డ్ ఇన్ఫెక్షన్లు (హెచ్ఏఐ) సోకడం తీవ్రమవుతోంది. చేతులు శుభ్రం చేసుకోకపోవడం, కాలం చెల్లిన సాంకేతికత ఉపయోగించడం లాంటి కారణాలతో పాటు ఇన్ఫెక్షన్ల నియంత్రణ మార్గదర్శకాలను సరైన విధంగా పాటించకపోవడం కారణంగా ఈ ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం తీవ్రమవుతోంది. హెచ్ఏఐలు అనేవి చివరకు వ్యాధి తీవ్రత, మరణం పేషెంట్ల మీద ఆర్థిక భారం లాంటి వాటికి దారితీస్తున్నాయి. ఇంకా ఆయన మాట్లాడుతూ, "క్యాథెటర్-రిలేటెడ్ బ్లడ్ స్ట్రీమ్ ఇన్ఫెక్షన్లు(సిఆర్‌బిఎస్ఐ)లు అనేవి సెంట్రల్ మరియు పెరిపెరల్ వస్కులర్ కెథెటర్‌కు సంబంధించిన పేషెంట్లలో గమనించవచ్చు. హాస్పిటళ్లలో సెంట్రల్ వస్కులర్ కెథెటర్ల కంటే పది రెట్లు ఎక్కువగా పెరిపెరల్ వస్కులర్ కెథెటర్లు ఉపయోగిస్తుంటారు అన్నారు.

హైదరాబాద్ నగరంలో 30వ కిచెన్ ప్రారంభించిన ఓయ్ కిడ్డాన్

హైదరాబాద్, అక్టోబర్ 18: 'ల్యాండ్ ఆఫ్ నవాబ్స్'గా పేరొందిన హైదరాబాద్ నగరంలో తన రుచికరమైన దేశీ పరాటా మీల్స్‌తో ఓయ్ కిడ్డాన్ తన 30 కిచెన్ సెంటర్‌ను ప్రారంభించింది. పాకశాస్త్ర పరిశ్రమలో ప్రవేశించిన నాలుగు సంవత్సరాల్లోనే 'ఓయ్ కిడ్డాన్' తనదైన గుర్తింపు సాధించిన పరాటాలను ముంబై, నవీ ముంబై, థానే, ఢిల్లీ, పుణె, బెంగళూరు, చెన్నై, నోయిడా, గుర్గావ్, చండీగఢ్‌తోపాటు తాజాగా హైదరాబాద్ నగరంలో 30వ కిచెన్ ద్వారా భాగ్య నగర ఆహార ప్రేమికులకు రుచి చూపిస్తోంది.

ఓయ్ కిడ్డాన్ వ్యవస్థాపకుడు గుర్మీత్ కొచ్చర్ ముంబై నగరంలో తొలి కిచెన్ ప్రారంభించారు. తల్లి చేతితో తయారు చేసిన పరాటాలను వినియోగదారులకు అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో 'ఓయ్ కిడ్డాన్' ప్రారంభించారు. కేవలం నాలుగేళ్లలోనే ఓయ్ కిడ్డాన్ వంటశాలలు 20 లక్షలకు పైగా ఆర్డర్లు పొందాయి. ఉత్తర భారతావనికి ఇష్టమైన పరాటాలు, పంజాబీ వంటకాలంటే ఇష్ట పడే ప్రతి ఒక్కరికి తన వంటకాలను తీసుకెళ్లింది ఓయ్ కిడ్డాన్.

ఆలూ కా పరాటా, చీజ్ కార్న్ క్యాప్సికం పరాటా, మష్రూమ్ మసాలా పరాటా, పనీర్ డో ప్యాజా పరాటా వంటి ఫేవరెట్ శాఖాహార వంటకాలను ఓయ్ కిడ్డాన్ ఆఫర్ చేసింది. మాంసాహార ప్రేమికులకు బట్టర్ చికెన్ పరాటా, బార్బెక్యూ చికెన్ పరాటా, చికెన్ స్ట్రిజ్లెవన్ పరాటా, ఖీమా పరాటాలను అందుబాటులోకి తెచ్చింది. వీటితోపాటు అమూల్ బట్టర్, మస్త్ దాహీ, పంజాబీ పికెల్ జత కలిపి ఆహార ప్రేమికులకు అందుబాటులోకి తెచ్చింది. ఈ పరాటాలు అల్పాహారానికైనా, మధ్యాహ్న భోజనానికైనా, రాత్రి భోజనానికి అనువుగా ఉండటం మరో అనుకూల పరిణామం.

అటవీ మార్గాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు: ఇంద్రకరణ్‌రెడ్డి

వేడ్చల్, అక్టోబర్ 18: అటవీ మార్గాల్లో సీసీ కెమెరాలు పెట్టాల్సిన అవసరం ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా దులపల్లి ఫారెస్ట్ అకాడమీలో అటవీ అధికారుల అర్థసంవత్సరం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్షకు అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అతి త్వరలో ఐదుగురు సభ్యుల కమిటీ భేటీ ఉంటుందన్నారు. ఆరు నెలలకోసారి అటవీశాఖపై సమీక్ష నిర్వహించడం అభినందనీయమన్నారు. వన్యప్రాణుల రక్షణకు చర్యలకు తీసుకుంటునట్లు తెలిపారు.

చెట్ల నరికివేత, కలప అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అడవుల పరిరక్షణ, పచ్చదనం పెంచడం, తదితర అంశాలపై ఈ నెల 28 న మంత్రుల కమిటీ సమావేశం జరుగుతుంది. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అటవీ శాఖ అధికారులు, సిబ్బందికి సర్వీస్ మెడల్స్ ను పునరుద్ధరిస్తామని వెల్లడించారు. వచ్చే జనవరి 26 నుంచి సేవ పతకాలు ఇచ్చేలా చూస్తాం. ప్రతి 6 నెలలకు ఒకసారి అటవీశాఖ పై సమీక్ష నిర్వహించడం అభినందనీయం. జరిగిన పనుల సమీక్షకు, కొత్త ప్రణాళికలకు ఈ సమావేశాలు ఎంతగానో ఉపయోగపడతాయి. పచ్చదనం పెంపుకు, పర్యావరణ సమతుల్యత కాపాడేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఆర్టీసీ సమ్మెకు పరిష్కారం చూపండి

ఉద్యోగుల సమస్యలూ పరిష్కరించండి

సిఎస్‌కు ఎన్జీవో నేతల వినతిపత్రం

హైదరాబాద్,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): సీఎస్ ఎస్‌కే జోషిని కలిసిన ఉద్యోగ సంఘాలు కలిశాయి. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు ఆర్టీసీ కార్మికుల సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ఆర్టీసీ కార్మిక సంఘాలతో చర్చలు జరపాలని కోరారు. ఇతర శాఖల ఉద్యోగులను డిప్యూటేషన్‌పై ఆర్టీసీకి పంపడం నిలివేయాలని, ఉద్యోగులకు సంబంధించిన 16డిమాండ్లపై సీఎస్‌కు వినతిపత్రం ఇచ్చారు.

ఆర్టీసీ కార్మికులు, గెజిటెడ్-నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శైలేంద్రకుమార్ జోషికి మెమొరాండం అందజేసింది. కారం రవీందర్ రెడ్డి, మమత ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు బీఆర్కే భవన్‌లో సీఎస్ ను కలిశారు. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సమస్య పరిష్కరించాలని సీఎస్‌ను కోరామని రవీందర్ రెడ్డి మీడియాకు తెలిపారు. తెలంగాణ ఉద్యోగులకు కూడా సమస్యలు ఉన్నాయి. వాటిపై ఇప్పటికే సీఎంకు మెమొరాండం ఇచ్చాం. వాటిని కూడా చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లాం. పీఆర్సీ అమలు చేయాలి. తహశీల్దార్ ఖాళీలను భర్తీచేయాల్సి ఉంది. సీఎస్ కూడా మాకు హామీ ఇచ్చారు. ఈనెల 24 వరకు ఎన్నికల కోడ్ ఉందని.. ఆ తర్వాత పరిష్కారం మార్గం చూపించే ప్రయత్నం చేస్తామని సీఎస్ చెప్పారని వివరించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యను హైలైట్ చేస్తూ.. ఉద్యోగ సంఘాల జేఏసీ డిమాండ్లను సీఎస్ దృష్టికి తీసుకెళ్లాం. ఉద్యోగ సంఘాల జేఏసీ డిమాండ్లను ఇటీవలే సీఎంకు కూడా చెప్పాం. ఎన్నికల కోడ్ తర్వాత పరిష్కరిస్తామన్న హామీ ప్రభుత్వం నుంచి వచ్చిందని టీజీఓ సంఘం అధ్యక్షురాలు మమత చెప్పారు. తమ డిమాండ్లు, సమస్యల పరిష్కారంపై సరైన నిర్ణయం రాకపోతే.. జేఏసీ ఆధ్వర్యంలో అందరం కూర్చుని సమ్మెలోకి దిగే ఆలోచన కూడా ఉందని కారం రవీందర్ రెడ్డి చెప్పారు. సెల్ఫ్ డిస్మిస్ అనే పదమే ఉద్యోగుల రాజ్యాంగంలో లేదని కారం రవీందర్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వం చర్చలు జరిపితే సెల్ఫ్ డిస్మిస్ కు పరిష్కారం దొరుకుతుందన్న నమ్మకం ఉందన్నారు.

ఆస్పత్రిలో చేరిన అమితాబ్!

- రెగ్యులర్ చెకప్స్ కోసమేనన్న వైద్యులు

ముంబయి, అక్టోబర్18(ఆర్ఎన్ఎ) : బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్‌ను ముంబయిలోని లీలావతి హాస్పిటల్‌లో చేర్పించారు. అర్ధరాత్రి 2గంటల సమయంలో ఆయన్ను హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అయితే భయపడాల్సింది ఏమీ లేదని వైద్యులు తెలిపారు. ఆయన కేవలం రెగ్యులర్ చెకప్స్ కోసం మాత్రమే హాస్పిటల్‌లో చేరారని స్పష్టం చేశారు. త్వరలో ఆయన్ను డిశ్చార్జ్ చేయనున్నట్లు తెలిపారు. హాస్పిటల్‌లో ఐసీయూలాగే అమితాబ్ కోసం ఓ స్పెషల్ రూంను కేటాయించారట. అందులోనే ఉంచి ఆయనకు చికిత్స అందిస్తున్నారు. ఆయన్ను ఇంట్లోవారు తప్ప ఎవ్వరూ చూడటానికి అనుమతి లేదు. 'కూలీ' సినిమా షూటింగ్ సమయంలో అమితాబ్ కడుపులో ఇనుప చువ్వ గుచ్చుకుని పెద్ద ప్రమాదం జరిగింది. ఆయన బతకరనే అనుకున్నారు. కానీ దేవుడి దయ వల్ల ప్రాణాలతో బయటపడ్డారు. ఈ గాయం వల్ల అమితాబ్‌కు కాలేయ సమస్య వచ్చింది. తాను కేవలం 30శాతం మాత్రమే మిగిలున్న కాలేయంతో జీవిస్తున్నానని ఒకానొక సందర్భంలో తెలిపారు. అంతేకాదు అమితాబ్‌కు క్షయ వ్యాధి కూడా ఉంది. అందుకే క్షయ వ్యాధికి సంబంధించిన ప్రకటనల్లో ఆయన నటిస్తూ నిర్లక్ష్యం చేయకూడదని అవగాహన కల్పిస్తుంటారు. అంతేకాదు గతేడాది ఆయన 'రగ్స్ ఆఫ్ హిందుస్థాన్' సినిమా షూటింగ్ సమయంలో ఫైటింగ్ సీన్లలో నటించడం వల్ల ఎముకలు విరిగాయట. ఈ విషయాన్ని ఆయన్నే ఓ ఇంటర్వ్యూలో స్వయంగా వెల్లడించారు. ఈ నేపథ్యంలో కొద్దిరోజులకోసారి అమితాబ్ రెగ్యూలర్ చెకప్‌కు వెళుంటారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం చెకప్ నిమిత్తం ఆస్పత్రికి అమిత్‌బ్ వచ్చినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం అమితాబ్ 'గులాబో సితాబో', 'చెహరే' సినిమాలతో బిజీగా ఉన్నారు. సినిమాలతో పాటు కౌన్ బనేగా కరోడ్‌పతి ప్రోగ్రామ్ చేస్తున్నారు. వివిధ బ్రాండ్లకు సంబంధించిన ప్రకటనల్లోనూ నటిస్తున్నారు.

మన్మోహన్‌కు కౌంటర్ ఇచ్చిన సీతారామన్



హైదరాబాద్, అక్టోబర్ 18: ప్రతీ ఆర్థిక సంక్షోభానికి యూపీఏ ప్రభుత్వాన్ని నిందించడం ప్రస్తుత మోదీ సర్కారుకు ఓ అలవాటై పోయిందని మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలను మంత్రి సీతారామన్ ఖండించారు. అమెరికా టూర్‌లో ఉన్న ఆమె.. మన్మోహన్ వ్యాఖ్యలను కొట్టిపారేశారు. బ్యాంకింగ్ రంగానికి పట్టిన మలినాన్ని శుద్ధి చేస్తున్నామని ఆమె అన్నారు. బుధవారం కూడా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్.. మాజీ మన్మోహన్ సింగ్, రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్‌లపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశంలో బ్యాంకింగ్ రంగ సంక్షోభానికి కారణం ఈ ఇరువురేనని విరుచుకుపడ్డ సంగతి విదితమే. వీరి వల్లే మొండి బకాయిలు పెరిగినట్లు ఆమె చెప్పారు.

ఈ నేపథ్యంలో గురువారం మన్మోహన్ విలేకరులతో మాట్లాడారు. మా పాలనలో జరిగిన తప్పుల నుంచి మోదీ సర్కారు గుణపాఠాలు నేర్చుకుంటే బాగుండేది. ఇప్పుడున్న సమస్యలకు చక్కని పరిష్కారాలు దొరికేవి. నీరవ్ మోదీ, ఇతర రుణ ఎగవేతదారులు విదేశాలకు పారిపోయి ఉండేవారు కాదు. బ్యాంకుల పరిస్థితి మరింత దిగజారేది కాదు అని మన్మోహన్ చురకలంటించారు. అయితే మన్మోహన్ చేసిన ఆరోపణలను ఇవాళ సీతారామన్ ఖండించారు. తమ ప్రభుత్వం అందరి ఆవేదనలను వింటున్నదని, ప్రభావానికి లోనైన రంగాలకు చేయూతనిస్తామని సీతారామన్ తెలిపారు.

పర్యాటక కేంద్రంగా ఖిలా వరంగల్

నిధులు విడుదల చేస్తామన్న మున్సిపల్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్‌కుమార్

వరంగల్,అక్టోబర్18(ఆర్ఎన్ఎ): ఖిలా వరంగల్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర మున్సిపల్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అర